జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 04, ఆగస్టు 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

## ఏపీలో మలేషియా కంపెనీ నట్చాటిరామ్ హెల్డింగ్స్ కంపెనీ పెట్టుబడులు

- ఇన్‌ఫ్రా, సీ టూరిజం, టౌన్‌షిప్ డెవలప్‌మెంట్, ఇంటర్నేషనల్ ఎయిర్ సర్వీసెస్‌లో విశేష అనుభవం
- బీఓటీ, పీపీపీలో అనుభవం
- సీఎం చంద్రబాబుతో కంపెనీ ప్రతినిధి ఓవి రమణ భేటీ
- సానుకూలంగా స్పందించిన సీఎం చంద్రబాబునాయుడు



**అమరావతి,మహానాడు:** ప్రపంచంలోని అతి పెద్ద నగరాల్లో ఇన్‌ఫ్రా, సీ టూరిజం, టౌన్‌షిప్ డెవలప్ మెంట్, ఇంటర్నేష నల్ ఎయిర్ సర్వీసెస్‌లో విశేష అనుభవం ఉన్న ప్రపంచ ప్రఖ్యాత పారిశ్రా మిక వేత్త పద్మరాజ్‌కు చెందిన నట్చాటిరామ్ హెల్డింగ్స్ కంపెనీ ఆంధ్రప్రదేశ్‌లో వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకువచ్చింది. ఇప్పటివరకూ ఈ కంపెనీ సింగపూర్, మలే షియా, చైనా, కొరియా దేశాల

మిగతా.. 2లో



# జగన్‌కు కాపులే దిక్కు!

- కనిపించని విజయసాయిరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, వైవి సుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి
- గతంలో సకల శాఖామంత్రి సజ్జలదే హవా
- మీడియాలో అంతా ఆయనే
- ఉత్తరాంధ్ర-సీమలో చక్రం తిప్పిన విజయసాయిరెడ్డి, వైవి సుబ్బారెడ్డి
- పత్తాలేని రోజా, కొడాలి నాని, వంశీ, జోగి
- ఇప్పుడు భూతద్దం వేసి వెతికినా కనిపించని రెడ్లు
- వైసీపీకి ఇప్పుడు కాపునేతలే దిక్కు
- 'దేశం'పై బొత్స, అంబటి, పేర్ని, గుడివాడ ఎదురుదాడి
- ఉమ్మారెడ్డికి అన్యాయంపై అసంతృప్తి

(మార్తి సుబ్రహ్మణ్యం)

కాపులంటే వైసీపీ అధినేత జగన్‌కు అస్సలు గిట్టదు. అది బహిరంగమే. కాపులకు రిజర్వేషన్లు కూడా ఇచ్చేది లేదని నిర్మొహమాటంగా చెప్పేశారు. తన చుట్టూ ఉన్న అందరికీ 'రెడ్డి' కార్పెట్ పరిచారు. ఇటు చూస్తే విజయసాయిరెడ్డి.. అటు చూస్తే సజ్జల రామకృష్ణారెడ్డి.. ఇంకోవైపు వైవి సుబ్బారెడ్డి.. మరో వైపు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి.. సీఎంఓలో ధనంజయరెడ్డి.

ఎటుచూసినా రెడ్లే. పెత్తనమంతా వారిదే. ఇప్పుడు జగన్ అధికారం వియోగం అనుభవిస్తున్నారు. మరి పెత్తనం చేసిన రెడ్లంతా ఏమయ్యారు? ఇప్పుడు భూతద్దం వేసి వెతికినా కనిపించడం లేదెందుకు? జగన్ కాదనుకున్న కాపులే ఎందుకు దిక్కయ్యారు? రెడ్లు మీడియా ముందుకొచ్చేందుకు ఎందుకు జంకుతున్నారు? పెత్తం రెడ్లది.. పల్లకీమోత కాపులకా?.. ఇదీ ఇప్పుడు వైసీపీలో కొత్తగా మొదలైన 'కుల'కులం!

ఐదేళ్ల జగన్ జమానాలో రెడ్లదే హవా. సీఎంఓ నుంచి పార్టీలో పదవుల వరకూ వారిదే హవా. అన్ని శాఖలకు సంబంధించిన ప్రెస్‌మీట్లు సజ్జల

మిగతా.. 5లో

- పార్టీ కార్యాలయానికి పోటెత్తిన ప్రజలు, కార్యకర్తలు
- గత ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసుల నుండి విముక్తి కల్పించండి
- వైసీపీ నేతలు కబ్జా చేసిన భూములు తిరిగి ఇప్పించండి
- సీఎం చంద్రబాబుకు వివిధ ప్రాంతాల నుండి వచ్చి అర్జీలు ఇచ్చిన బాధితులు
- రాజధాని, అన్నా క్యాంటీన్లకు పలువురు విరాళాలు అందజేత
- అమరావతికి గాజులు విరాళంగా ఇచ్చిన విజయవాడకు చెందిన మాణిక్యమ్మ అనే వృద్ధురాలు
- టీడీపీ సెంట్రల్ ఆఫీసులో వేల మంది ప్రజలు, కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించిన సీఎం
- మూడు గంటలకు పైగా నిలబడి వేల మంది సాధకబాధకాలు విన్న ముఖ్యమంత్రి



# అటు విన్నపాలు... ఇటు విరాళాలు

**అమరావతి,మహానాడు:** గత వైసీపీ ప్రభుత్వం అక్రమంగా బనాయించిన కేసుల నుండి విముక్తి కల్పించాలని, వైసీపీ నేతలు కబ్జా చేసిన భూములను తిరిగి తమకు అప్పగించేలా చర్యలు తీసుకోవా లని



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని పలువురు బాధితులు కోరారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో శనివారం ప్రజలు, కార్యకర్తల నుండి సీఎం చంద్రబాబు వినతులు స్వీకరించారు.

తమ సమస్యలు చెప్పుకునేందుకు వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున పార్టీ కార్యాలయానికి బాధితులు, ప్రజలు తరలివచ్చారు. పార్టీ కార్యాలయానికి సీఎం వస్తు న్నారన్న సమాచారంతో సుమారు ఐదు వేల మందికిపైగా కార్యాల యానికి చేరుకున్నారు. మూడు గంటలకు పైగా ప్రజల్ని కలిసి సాధకబాధకాలు విన్న సీఎం సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని వారికి హామీ ఇచ్చారు. శ్రీకాకుళం జిల్లా, సారవకోట మండలం, బొంతు, మహాసింగి గ్రామస్తులు... తమకు చెందిన 47 ఎకరాల వ్యవసాయ భూమిని బొంతు గ్రామ వైసీపీ కార్యకర్తలు దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారని, తిరిగి ఆ భూములు తమకు అప్పగించాలని కోరారు.
దౌర్జన్యంగా భూములు ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. వైసీపీ నేత కిరణ్ అడిగిన ధరకు తమ భూమి విక్రయించనందుకు అక్రమ కేసులు పెట్టి వేధించారని అన్నమయ్య జిల్లా, చిట్వేలి మండలం, నగిరి పాడుకు చెందిన మాచినేని

మిగతా.. 2లో

# అర్జీదారులకు భరోసా..

**అర్జీదారులకు సీఎం చంద్రబాబు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుల భరోసా**

- ప్రతి అర్జీ పరిష్కారానికి కృషి చేస్తామని హామీ
- జిల్లాలు, నియోజకవర్గాల్లోనే ఫిర్యాధులు స్వీకరించి సమస్యలు పరిష్కరించేలా చర్యలు

**మంగళగిరి,మహానాడు:** టీడీపీ ప్రధాన కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు సీఎం చంద్రబాబు నాయుడు, రాష్ట్ర అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావులు ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో అర్జీ దారుల నుండి వినతులు స్వీకరించారు. సీఎం స్వయంగా అర్జీలు స్వీకరిస్తున్న నేప థ్యంలో రాష్ట్ర నలుమూలల నుండి పెద్దఎత్తున్న వినతిదారులు తరలివచ్చి సీఎంకు స్వయంగా అర్జీలను అందించారు.




సీఎం ముందు నేరుగా తమ గోడును చెప్పుకుని సమ స్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అర్జీదారులకు చంద్రబాబు భరోసా కల్పిస్తూ వినతులన్నింటిని

మిగతా.. 2లో

## తాడేపల్లిలో డాన్‌లతో సజ్జల మీటింగ్

- రాష్ట్రంలో అశాంతిని నెలకొల్పేందుకు సజ్జల కుట్ర
- ప్యాలెస్‌లో ఆ అదృశ్యశక్తితోనే కుట్రలు
- జగన్ కంటే ఆ అదృశ్యశక్తే పవర్‌ఫుల్
- ఆ మీటింగ్‌పై పోలీసులు విచారణ జరపాలి
- మాజీ మంత్రి డొక్కా మాణిక్యప్రసాద్ సంచలన వ్యాఖ్యలు



**అమరావతి,మహానాడు:** రాష్ట్రంలో అశాంతిని నెలకొల్పేందుకు సజ్జల రామకృష్ణారెడ్డి ప్రయత్నిస్తున్నారని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ అన్నారు. తాడేపల్లిలో రౌడీలందరితో సమావేశం నిర్వహిం చిన సజ్జల అందుకు సంబంధించి సూచనలు చేశారన్నారు.

పోలీసులు విచారణ జరిపించి సజ్జలపై చర్యలు తీసుకోవాలని డొక్కా మాణిక్యవరప్రసాద్ కోరారు. రాజధాని ప్రాంతంలోని ఐకానిక్ టవర్ల ప్రాంతంలో ఆయన పర్య టించారు. కల్కి సినిమాలోని

మిగతా.. 2లో



## ప్రపంచంలో అత్యంత ప్రజాదరణ కలిగిన నేత మోదీ

- 69 శాతం ఓట్లతో మోదీ మొదటి స్థానం
- సెకండ్ ప్లేస్ లో మెక్సికో అధ్యక్షుడు లోపెజ్ ఒబ్రేడర్
- మార్నింగ్ కన్సల్ట్ అనే సంస్థ సర్వే

**అమెరికా:** ప్రపంచ వ్యాప్తంగా ఎవరికి ఎక్కువ ప్రజాదరణ ఉన్నది అనే అంశంపై అమెరికాకు చెందిన మార్నింగ్ కన్సల్ట్ అనే సంస్థ సర్వే నిర్వహించింది. గ్లోబల్ డెసిషన్ ఇంటెలిజెన్స్ సంస్థ ర్యాంకింగ్ వివరాలను తాజాగా వెల్లడించింది. వరల్డ్ వైడ్ గా అత్యంత ప్రజాదరణ కలిగిన నేతగా మరోసారి ప్రధాని నరేంద్ర మోదీనే నిలిచారు.

సర్వేలో 69 శాతం ఓట్లతో మోదీ మొదటి స్థానంలో నిలువగా, మెక్సికో అధ్యక్షుడు లోపెజ్

మిగతా.. 2లో

# అందరూ ప్రభుత్వ ఉద్యోగాలు కావాలంటే సాధ్యం కాదు

- సృజనాత్మకతను వెలికి తీసే విద్యా విధానం రావాలి
- ఇరవై లక్షల బిల్లుకు రెండు లక్షల పని చేసి, 18లక్షలు దోచేశారు.
- మైక్రోసాఫ్ట్ లాంటి కంపెనీలు సృష్టించాలంటే టెక్నాలజీ లాంటి విద్య అవసరం
- మాతృభాషను మరచిపోతే ఎలా?
- అఖిల భారతీయ రాష్ట్రీయ షేక్షిక్ మహాసంఘ్, స్కూల్ ఆఫ్ ప్లన్నిన్ అండ్ ఆర్కిటెక్చర్, ఆధ్వర్యంలో ఉన్నత విద్యలో జాతీయ విద్యా విధానం అమలు, సవాళ్లు అనే అంశంపై మంత్రి సత్యకుమార్ యాదవ్

**అమరావతి,మహానాడు:** రెండు రోజులు పాటు నూతన విద్యా విధానం పై చర్చించడం ఆనందంగా ఉంది. నూతన విద్యా విధానంపై విద్యావేత్తలు అందరూ కలిసి చర్చించారు. యాభై రోజుల పాలనలో ఇంకా నేను నేర్చుకునే పనిలోనే ఉన్నాను. ఎన్నో సాదక బాధకాలు తెలుసుకుంటూ వాటిపై అవగాహన పెంచుకుంటున్నాను.



మీరంతా విద్యావేత్తలు.. మీకన్నా నాకు ఎక్కువ అంశాలు ఇందులో తెలియవు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రావాల్సి ఉన్నా.. మరో అత్యవసర సమావేశం వల్ల ఆయన రాలేక పోయారు. గత ఐదేళ్లల్లో మన విద్యా విధానం భ్రష్టు పట్టింది. భారతీయ విద్యా విధానం రూపుమాపి.. బ్రిటీష్ విద్యను అమలు చేశారు.


ఇదే బానిస ఆలోచనలతో ఇంకా ఉంటే.. యువశక్తిని ఉపయోగించుకునే అవకాశం ఉండదు.

మిగతా.. 2లో



శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునుడి సేవలో నారా భువనేశ్వరి

3లో



ఒక మహానేత జీవిత సంతకం "మహా స్వాప్నికుడు"

4లో



జగన్ ఉండగా.... పరుగులెందుకు దండగ!?

3లో



మేరా భారత్ మహాన్!

7లో

2

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 04, ఆగస్టు 2024

## ఏపీలో మలేషియా కంపెనీ నట్చాటిరామ్ హెూల్డింగ్స్ కంపెనీ పెట్టుబడులు

(మొదటిపేజీ తరువాయి..)

కంపెనీలతో కలసి ప్రపంచంలోని వివిధ దేశాల్లో టౌన్‌షిప్‌లు, సీ టూరిజం, ఎయిర్‌సర్వీసెస్ ప్రాజెక్టులు నిర్వహిస్తోంది. కొన్నిదేశాల్లో పీపీపీ, మరికొన్ని దేశాల్లో బీఓటీ పద్ధతిలో నిర్మాణాలు చేపడుతోంది. అంటే టౌన్‌షిప్ నిర్మాణాలు చేపట్టిన చోట్ల షాపింగ్‌మాల్స్, ఇతర భవనాలు నిర్మించడంలో ఈ కంపెనీకి విశేష అనుభవం ఉంది.

కాగా ఏపీలో కూడా ఈ రంగాల్లో పెట్టుబడిపెట్టేందుకు.. మలేషియాకు చెందిన ప్రపంచ ప్రఖ్యాత పారిశ్రామికవేత్త, అక్కడి సొలిసిటర్ జనరల్ పద్మరాజ్ ఆసక్తి కనబరిచారు. ఆ మేరకు కంపెనీ ప్రతినిధి, టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు, టీడీపీ నేత డాక్టర్ ఓవి రమణ శనివారం ఏపీ సీఎం చంద్రబాబు నాయుడును కలసి, మలేషియా కంపెనీ ప్రతిపాదనలు ఆయనతో చర్చించారు.

ఆ సందర్భంగా మలేషియా, చైనా, సింగపూర్, కొరియా దేశాల ప్రతినిధులు ఏపీకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని రమణ సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. పెట్టుబడులకు అవకాశం ఉన్న రంగాలపై చర్చించేందుకు, సీఎంఓ అధికారులకు ఇప్పటికే సమాచారం ఇచ్చినట్లు సీఎంకు వివరించారు. కంపెనీ అనుభవం, ప్రతిపాదనలు సీఎంకు అందించారు.

దానికి స్పందించిన సీఎం చంద్రబాబునాయుడు రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేవారికి అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు అమరావతి నిర్మాణం, రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. కాగా మలేషియా కంపెనీ ప్రతిపాదనను అధికారులకు పంపించి, తగిన ఆదేశాలు ఇస్తామన్నారు.

## అటు విన్నపాలు... ఇటు విరాళాలు

(మొదటిపేజీ తరువాయి..)

మోహన్ రావు సీఎంకు మొరపెట్టుకున్నారు. చిన్నపాటి దుకాణం పెట్టుకుని బట్టల వ్యాపారం చేస్తున్న తన భార్యను కూడా గతంలో పోలీసుల అండతో భయపెట్టారని అన్నారు. అక్రమ కేసుల నుండి తనకు విముక్తి కలిగించాలని కోరారు.

### రాజధాని, అన్నా క్యాంటీన్లకు విరాళాలు

అమరావతి రాజధాని, అన్నా క్యాంటీన్లకు పలువురు విరాళాలు అందించారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి దాతలు చెక్కులు అందించారు. కంకిపాడుకు చెందిన రైతు



ఎన్.ప్రభాకర్ రావు రూ.10 లక్షలు, విజయవాడకు చెందిన జి.వి.మాణిక్యమ్మ అనే వృద్ధురాలు తన చేతికున్న బంగారు గాజులను రాజధాని నిర్మాణం కోసం విరాళంగా అందించారు.

భగవద్గీత గ్రూపు తరుపున నిర్మల అనే వృద్ధురాలు రూ.3.42 లక్షలను విరాళంగా అందించారు. చంద్రగిరి నియోజకవర్గం, పెరుమాళ్లపల్లికి చెందిన జీవన్ కుమార్ అనే దివ్యాంగుడు రూ.25 వేలు, చిత్తూరుకు చెందిన వల్లేరు వెంకటేశ్ నాయుడు లక్ష రూపాయలను రాజధానికి విరాళంగా అందించారు. విజయవాడ అయ్యప్పనగర్ కు చెందిన పర్చూరి రాజబాబయ్య, కమల కుమారి అనే వృద్ధులు అన్న క్యాంటీన్ కు రూ.2 లక్షలు విరాళంగా అందించారు. వీరందరికీ సీఎం చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు.

## అర్జీదారులకు భరోసా..

(మొదటిపేజీ తరువాయి..)

పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రెవెన్యూ సమస్యపై అధికంగా ఫిర్యాదులు వస్తున్నాయని... రెవెన్యూ సమస్యలకు కారణమైన అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి మండలం ప్రతి ఊరిలో భూ కుంభకోణం బయట పడుతోందన్నారు. రీసర్వే అస్తవ్యస్తంగా చేసి రికార్డులను తారుమారు చేసి ప్రజలు సమస్యల్లోకి నెట్టారన్నారు.

ప్రతి జిల్లాలో రెవెన్యూ సంబంధిత ఫిర్యాదుల స్వీకరణకు ప్రత్యేక కార్యాచరణ చేపడతామన్నారు. గత ప్రభుత్వంలో రెవెన్యూ శాఖను నిర్వీర్యం చేయడం వలనే నేడు భూ సమస్యలతో బాధితులు పెద్ద ఎత్తున అర్జీలు తీసుకుని కేంద్ర కార్యాలయని వస్తున్నారని తెలిపారు. మదనపల్లె ఘటనే రెవెన్యూ శాఖ నిర్వీర్యానికి ఉదాహరణ అన్నారు. అన్ని వ్యవస్థలను 100 రోజుల్లో గాడిలో పెడతమాన్నారు. రెవెన్యూ శాఖను ప్రక్షాళన చేసి భూకబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమస్యలను విభాగాల వారీగా విభజించి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. వినతులు ఇచ్చేందుకు రాష్ట్ర నలుమూలల నుండి మంగళగిరి కేంద్ర కార్యాలయానికి రావాల్సిన అవసరం లేకుండా జిల్లాలు, నియోజకవర్గాల్లోనే వినతులు తీసుకునేలా చర్యలు చేపడతామని అర్జీదారులకు సీఎం భరోసా ఇచ్చారు.

పులివెందులలో తమకు ఐదు ఎకరాల పొలం ఉందని.. దాంట్లో అక్రమంగా మాజీ సీఎం జగన్ రెడ్డి బంధువులు మనోహర్ రెడ్డి, వారి అనుచరులు వాటర్ ట్యాంక్ కట్టారని... పొలం దగ్గరకు వెళితే కొడుతున్నారని.. కలెక్టర్ కు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని.. దయ చేసి తమకు న్యాయం చేయాలని కర్రెద్దుల విజయ నేడు మంగళగిరి ప్రధాన కార్యాలయంలో వినతి అందించారు.

ANMలుగా ఉన్న తమను రెగ్యులర్ చేయాలని... సచివాలయాలు పెట్టి తమను తీసుకోకుండా కొత్త ANM లను తీసుకుని తమకు జగన్ రెడ్డి అన్యాయం చేశాడని తమకు పనికి తగిన జీతం ఇచ్చి రెగ్యులర్ చేయాలని వారు కోరారు.

100 కోట్ల విలువైన 10 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కబ్జాకు యత్నిస్తున్నారని... కబ్జా నుండి ప్రభుత్వ స్థలాన్ని విడిపించాలని దానిపై మున్సిపల్ కమిషనర్ కు గతంలో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని.. తిరుపతి మున్సిపాలిటీకి చెందిన శ్రీ సాయి విష్ణు లే అవుట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు నేడు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు.

తనపై వైసీపీ నేతలు కక్ష గట్టి కొనుగోలు చేసి సాగు చేసుకుంటున్న భూమికి పట్టా పొందకుండా... రోడ్డు నిర్మాణంలో కోల్పోయిన భూమికి నష్టపరిహారం రాకుండా అడ్డుకుంటున్నారని కొయ్యూరు మండలానికి చెందిన చితుకులయ్య వాపోయాడు

కుండలు అమ్ముకుని బతుకుతున్న కుమ్మరి కులస్థులమైన తమ భూమిని వైసీపీ నేత వేమూరి ఆదాం ఆక్రమించు



కున్నాడని... అక్రమంగా ఎస్సీ ఎస్టీ కేసులు బానాయించి వేధించాడని.. .పోలీసు స్టేషన్ ల చుట్టూ తిప్పాడని. తమను అక్రమ కేసుల నుండి విడిపించి.. తమ భూమిని ఆక్రమన నుండి విడిపించాలని ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలం అల్లూరు గ్రామ శాలివాహన కులస్తులు గ్రీవెన్స్ లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ముందు వాపోయారు.

గుంటూరు జిల్లా గుంటూరుకు చెందిన బడిగినేని పద్మావతి కన్నీటిపర్యంతం అవుతూ... తన కుమారుడి చావుకు కారణమైనా సాయి రోహిణిపై చర్యలు తీసుకోవాలని... కట్నం లేకుండా తన కొడుక్కి పెళ్లి చేసుకుంటే... అక్రమ సంబంధం పెట్టుకుని పెళ్లి అయిన రెండో రోజు నుండే తన కొడుకుని వేధిస్తూ... పెళ్లి జరిగి నాలులు నెలలు నిండకుండానే కడపులో పెట్టుకుని పెంచుకున్న కొడుకుని ఆత్మహత్య చేసుకునేలా చేసిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో గత 16 సంవత్సరాలుగా వైద్య మిత్రలుగా అవుట్ సోర్సింగ్ విధానంలో పని చేస్తున్నామని కావున వైద్య మిత్రల అనుభవాన్ని పరిగణలోకి తీసుకొన కాంట్రాక్ట్ చేయాలని హెచ్ ఆర్ పాలసీని అమలు చేయాలని వైద్య మిత్రలు పల్లా శ్రీనివాస్ కు వినతి పత్రం అందించారు

అల్లూరి జిల్లా ఏటపాక మండలం నెల్లిపాక గ్రామానికి చెందిన కె. మోక్షిత (2సంవత్సరాలు) లీవర్ సమస్యతో బాధ పడుతుందని... వెంటనే ఆపరేషన్ చేయాలని తల్లిదండ్రులు వాపోగా పాప వైద్యానికి సాయం చేస్తానని పల్లా శ్రీనివాసరావు వారికి హామీ ఇచ్చారు.

మున్సిపల్ డిపార్ట్ మెంట్‌లో వార్డ్ వెల్ఫేర్ & డెవలప్ మెంట్ సెక్రటరీలుగా పనిచేసిన తమను ఉద్యోగాల నుండి తొలగించారని... తమను తిరిగి ఉద్యోగాల్లో తీసుకోవాలని కోర్టు ఆదేశించినా కోర్టు ఆదేశాలను పట్టించుకోవడంలేదని.. వెంటనే కోర్టు ఆర్డర్ ను అమలు చేసి తాము కోల్పోయిన జీతాన్ని ఇప్పించాలని కోరారు.

పిల్లి ఆనంత లక్ష్మి దంపతులు గ్రీవెన్స్ కు వచ్చి తమ నియోజకవర్గంలో పార్టీ కోసం కష్టపడిన వారికి నామినేట్ పదవులను కల్పించాలని వారి తరఫున విజ్ఞప్తి చేశారు.

వీటితో పాటు పలువురు ఉద్యోగాలకోసం అర్జీలు ఇవ్వగా వైసీపీహయాంలో తమ పింఛన్‌లు తొలగించారంటూ వృద్ధులు వినతిపత్రాలు తీసుకు వచ్చారు. పెద్ద ఎత్తున దివ్యాంగులు తమ సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. మరికొందరు నామినేటెడ్ పదవులు ఆశిస్తూ వినతులు ఇచ్చారు

## తెలంగాణలో 8 మంది ఐఏఎస్ అధికారుల బదిలీ

హైదరాబాద్,మహానాడు: తెలంగాణ రాష్ట్రంలో 8 మంది ఐఏఎస్ అధికారుల బదిలీలు చేపట్టారు. వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ టి.కె.శ్రీదేవిని ఎస్సీ అభివృద్ధి శాఖ కమిషనర్‌గా బదిలీ చేశారు. వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్‌గా రిజ్వీకి అదనపు బాధ్యతలు అప్పగించారు. మార్కెటింగ్ శాఖ డైరెక్టర్‌గా ఉదయ్ కుమార్‌కు అదనపు బాధ్యతలు కేటాయించారు.




పురపాలక శాఖ ఉపకార్యదర్శిగా ప్రియాంక, హాకా ఎండీగా చంద్రశేఖర్‌రెడ్డి, మార్క్‌ఫెడ్ ఎండీగా శ్రీనివాస్ రెడ్డి, రవాణా, ఆర్‌అండ్‌బీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా వికాస్‌రాజ్ బదిలీ అయ్యారు.

## తాడేపల్లిలో డాన్‌లతో సజ్జల మీటింగ్

(మొదటిపేజీ తరువాయి..)

కాంప్లెక్స్ లాంటి తాడేపల్లి ప్యాలెస్లో డాన్లందరిని తీసుకొచ్చి మీటింగ్ పెట్టారని అన్నారు. కాంప్లెక్స్లో కమాండర్లా సజ్జల రామ కృష్ణారెడ్డి కుట్రలు, కుతంత్రాలకు ప్రణాళికలు రచించారని చెప్పారు. జగన్ కాంప్లెక్స్లో సుప్రీం లాంటివారని ఆయన అభివర్ణించారు. సుప్రీం కన్నా కనపడని శక్తి ప్యాలెస్లో ఉందని, ఆశక్తి ఆదేశాలతోనే కుట్రలు, కుతంత్రాలు అమలవుతున్నాయని అన్నారు. చట్టాలని పాటించని వీరు కూటమి నేతలు చట్టాలు అనుసరించడం లేదు అని చెప్పడం హాస్యాస్పదం అని అన్నారు. ఇకనైనా వైసీపీ నేతలు తమ తీరును మార్చుకోవాలని డొక్కా అన్నారు.

## ప్రపంచంలో అత్యంత ప్రజాదరణ కలిగిన నేత మోదీ

(మొదటిపేజీ తరువాయి..)

ఒబ్రేడర్ సెకండ్ ప్లేస్‌లో నిలిచాడు. ఆయనకు 63 శాతం ఓట్లు వచ్చాయి. చిట్ట చివరి స్థానంలో జపాన్ ప్రధాని ఫుమియో కిషిదా నిలిచారు.

అదేవిధంగా అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కు 39 శాతం ఓట్లు వచ్చాయి. మొత్తం 25 మందితో ఈ జాబితాను రూపొందించారు. అయితే, గతంలో కూడా వెల్లడించిన సర్వేల్లోనూ ప్రధాని నరేంద్ర మోదీనే అగ్రస్థానంలో నిలిచారు. ఈ ఏడాది జులై 8-14 మధ్య ప్రతి దేశంలోనూ ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరించిన సర్వే సంస్థ ఈ తాజా జాబితాను విడుదల చేసింది.

సర్వే వివరాలు ఇలా ఉన్నాయి..

ఇండియా పీఎం - నరేంద్ర మోదీ (69 శాతం)
మెక్సికో అధ్యక్షుడు - లోపెజ్ ఒబ్రేడర్ ( 63 శాతం)
అర్జెంటీనా అధ్యక్షుడు - జేవియర్ మిలి (60 శాతం)
స్విట్జర్ లాండ్ అధ్యక్షుడు - వియోల్ అమ్హెర్డ్ (52 శాతం)
ఐర్లాండ్ ప్రధాని - సైమన్ హారిస్ (47 శాతం)
యూకే పీఎం - కీర్ స్టార్మర్ (45 శాతం)
పోలాండ్ పీఎం - డొనాల్డ్ టస్క్ (45 శాతం)
ఆస్ట్రేలియా పీఎం - ఆంథోని అల్బనీస్ (42 శాతం)
స్పెయిన్ పీఎం - పెడ్రో శాంచెజ్ (40 శాతం)
ఇటలీ పీఎం - జార్జియా మెలోని (40 శాతం)
అమెరికా ప్రెసిడెంట్ - జోబైడెన్ (39 శాతం

## అందరూ ప్రభుత్వ ఉద్యోగాలు కావాలంటే సాధ్యం కాదు

(మొదటిపేజీ తరువాయి..)

వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసే విద్యా విధానం రావాలి. భారతీయ విలువను జోడించి, కొత్త విద్యా విధానం అమలు చేయాల్సింది

బ్రిటీష్ విద్యను అమలు చేయడం ద్వారా భవిష్యత్ తరాలకు అన్యాచం చేశారు.1986 లోకొత్త విద్యా విధానం రాజీవ్ గాంధీ నేతృత్వంలో వచ్చినా.. పూర్తిగా అమలు చేయలేదు.2009 లో నాలెజ్డ్ కమీషన్ తీసుకు వచ్చి .. అందులో కొత్త విద్యా విధానం అమలు చేశారు.ఈ దేశానికి ఇంగ్లీష్ అవసరమని విద్యార్థులపై బలవంతంగా రుద్దారు.గతంలో ఏదైతే బానిస విద్య వద్దనుకున్నామో.. అదే అమలు చేశారు

ఇటీవల మళ్లీ కొత్తగా అమల్లోకి వచ్చిన విద్యా విధానం వల్ల యువత భవిష్యత్ కు ఉపయోగపడుతుంది.అందరూ ప్రభుత్వ ఉద్యోగాలు కావాలంటే సాధ్యం కాదు.ప్రైవేటు సంస్థలలో రాణించాలంటే.. నైపుణ్య శిక్షణ చాలా అవసరం.ఒక వ్యక్తి ప్రభుత్వంపై ఆధారపడకుండా.. ప్రైవేటు సంస్థలలో కూడా రాణించ వచ్చు.

సమస్యలను, అవరోధాలను అధిగమించి ముందుకు సాగేలా విద్యా విధానం ఉండాలిబట్టీ బట్టి చదువుల వల్ల జీవితంలో ఒడిదుడుకులు ఎలా ఎదుర్కొంటారు.ఏ భాష అయినా మాధ్యమం మాత్రమే.. మాతృభాషను మరచిపోతే ఎలా? చైనా, జపాన్ లు పారిశ్రామికంగా ఎలా ఎదుగుతున్నారో చూడాలి

ప్రాథమిక విద్య మొత్తం మాతృ భాషలో ఉంటేనే.. వారిలో సృజనాత్మకత బయటకు వస్తుంది. అన్ని దేశాల్లో ఇది అమలవుతున్నా.. మన దేశంలో మాత్రం పర భాష పై మోజు పెరిగింది.ఎనిమిదో తరగతి నుంచి ఇతర దేశల భాషలు నేర్చుకునే అవకాశం కూడా నూతన విద్యా విధానంలో ఉంది.

దిగువ మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చినందువల్ల నేను ఇంజనీరింగ్ పూర్తి చేయలేకపోయాను. ప్రస్తుతం ఉన్న విద్యా వ్యవస్థ ద్వారా విద్యార్థులకు ఎంతో మేలు చేస్తుంది. ఆర్థిక పరిస్థితులు, ఇతర ఇబ్బందులు ఉన్నవారికి కూడా ఈ నూతన విద్యా విధానం ద్వారా ఎక్కడైనా చదువుకునే అవకాశం ఉంది

టెక్నాలజీ, ఇండస్ట్రీయల్, అగ్రికల్చరల్ రెవెల్యూషన్ వచ్చిన సమయంలో దేశం కూలీలను తయారు చేసింది.గతంలో ఉన్న విద్యావవస్థల ద్వారా ఇతరదేశాలకు వెళ్లి చదువుకునే పరిస్థితి ఉండేది.కొన్ని సంవత్సరాల పాటు ఉపాధి కోసమే కాదు.. విద్య కోసం వలసలు పోయారు.ఇప్పుడు ఉన్న విద్యా విధానం విద్యార్థులకు ఒక వరం లాంటింది. గత పాలకులు సరైన విద్యా విధానం, ఆర్థిక విధానం తీసుకురావడంలో విఫలమయ్యారు.నేడు మన దేశం ఆర్థిక వ్యవస్థగా ఎదిగి అగ్ర దేశాలకు ధీటుగా నిలుస్తుంది.నూతన విద్యావిధానం ద్వారా జరిగే మంచిని ప్రజల్లోకి తీసుకు వెళ్లేలా వివరించాలి.అయితే కొన్ని సమస్యలు, సవాళ్లు ఉన్నమాట వాస్తవమే. రిక్రూట్మెంట్‌పై తప్పకుండా ప్రత్యేక దృష్టి సారిస్తాం.రాష్ట్రాలు సహకారం లేకపోవడం వల్ల భారం మొత్తం కేంద్రంపై పడుతుంది. విద్య పై ఏమాత్రం ఖర్చు పెట్టడం లేదనేది వాస్తవం.నాడు నేడు పేరుతో కూడా కేంద్రం డబ్బులతోనే నిర్మాణాలు చేశారు. ఇరవై లక్షల బిల్లుకు రెండు లక్షల పని చేసి, 18లక్షలు దోచేశారు.ఇలా చేస్తే ఇక విద్యా విధానం ఎలా మెరుగు పడుతుంది.విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వాలు ఎంత మేర నిధులు ఇస్తున్నాయి.

విద్యార్థుల కోసం కేంద్రంతో పాటు, రాష్ట్రాలు కూడా ముందుకు రావాలి.ఇప్పటి వరకు నూతన విద్యా విధానంలో వచ్చిన ఫలితాలు కేంద్రం వల్లే. ఈ నూతన విద్యా విధానం వల్ల భవిష్యత్ తరాలకు మంచి జరుగుతుంది.వారిలో ఉన్న సృజనాత్మకత కారణంగా మంచి ఉద్యోగాలు సాధించే అవకాశాలు పెరిగాయి. ఈ నూతన విద్యావిధానం పాలసీ పై సెమీనర్ నిర్వహించటం మంచి పరిణామం.

టీచర్స్, -విద్యార్థులకి ఈ జాతీయ విద్యావిధానం నూతన పాలసీ పై లోతుగా సమగ్రంగా అవగాహన చేస్తున్న ABRSM కి అభినందనలు. ఏదైనా కొత్త సంస్కరణలు తీసుకొచ్చినప్పుడు వాటిపై ముందుగా మనం అవగాహన చేసుకోవాలి. విద్యార్థులకి నైపుణ్య శిక్షణ ఎంతో అవసరం. విద్యార్థి దశలనే నైపుణ్య శిక్షణ తీసుకరావాలి. కష్టతరమైన విద్య నుంచి నూతన టెక్నాలజీ పరిజ్ఞానం తో ఉండే విద్యా విధానం అందుబాటులోకి రావటం వల్ల విద్యార్థులకి ఎంతగానో ఉపయోగపడుతుంది. భారత దేశం అభివృద్ధిలో ఈ నూతన జాతీయ విద్యా విధానం పాలసీ కీలక పాత్ర ఉంటుంది. మనదేశంలో ఒక మైక్రోసాఫ్ట్ లాంటి కంపెనీ లు సృష్టించాలంటే టెక్నాలజీ లాంటి విద్య అవసరం.

రష్యా,చైనా వర్షం వస్తే ఇక్కడ గొడుగు పట్టుకునే భావజాలంతో ఉన్నారు. బయట దేశాల నుంచి తీసుకొచ్చిన విధానంతోనే ఇప్పటికి విధానాలు నడుస్తున్నాయి. అందుకే దీన్ దయాల్ లాంటి కార్యక్రమాలతో లోకల్ తయారీ విధానానికి స్వాగతం పలికాము. అమెరికా లాంటి దేశాలలో ఎక్కువ విద్య పై ఖర్చు పెడుతున్నారు. మన దేశంలో కూడా విద్య పై ఎక్కువ ఖర్చు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం అవుతాయి.

చాలా రాష్ట్రాలు విద్య పై ఖర్చు పెడితే మెరుగైన వసతులు, మెరుగైన విద్యని అందించగలగుతాం. నాడు నేడు పథకం తీసుకొచ్చి కొంచెం ఖర్చు పెట్టి మరికొంత పక్క దారి పట్టిస్తే ఎలా విద్యా విధానం మెరుగుపడుతుంది.

అందుకే విద్యార్థుల్లో నైపుణ్య శిక్షణ కలిపించేందుకు అనేక కార్యక్రమాలు తీసుకొస్తున్నాము.

## అవకాశాలున్నా ఇళ్ళు ఇవ్వలేకపోయారు

- గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

గుంటూరు, మహానాడు:

గుంటూరు ఉమ్మడి జిల్లాల సర్వసభ్య సమావేశం జెడ్పీ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సర్వసభ్య సమావేశానికి గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం దేశ వ్యాప్తంగా 2 కోట్ల ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు అనుమతులు ఇచ్చింది. గత ప్రభుత్వ తీరు వల్ల ఇంటి నిర్మాణాలు చేపట్ట డంలో రాష్ట్రం వెనుకబడింది. కేంద్రం ఇచ్చిన అవకాశాన్ని, నిధులను వినియోగించుకుంటే 5-6 లక్షల ఇళ్లు కట్టించి పేదలకు ఇవ్వవచ్చు.

జాతీయ ఉపాధి హామీ పథకానికి సంబంధించి కేంద్రం నిధులు మంజూరు చేస్తుంది. నరేగా నిధులు సద్వినియోగం చేసుకోవడంలోనూ గత ప్రభుత్వం విఫలమైంది. ఈ అంశంపై ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజా ప్రతినిధులు దృష్టి సారించి వీలైనంత ఎక్కువ పనులు చేయించాలి.

జల్ జీవన్ మిషన్ కోసం కేంద్రం నుంచి రూ. 14 వేల కోట్లు కేటాయింపులు జరిగాయి. గత ప్రభుత్వంలో కేవలం రూ. 2-3 వేల కోట్ల పనులు మాత్రమే జరిగాయి. పూర్తిస్థాయిలో ఈ నిధులను వినియోగించుకుని జల్ జీవన్ మిషన్ పనులు పూర్తి చేసుకోవాలి.

జడ్పీ చైర్ పర్సన్ క్రిస్టినా మాట్లాడుతూ..



వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్ర మాలు జరగలేదు. గత ఐదేళ్లుగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయలేని దుస్థితిలో జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఉండటం దారుణం.

ఎన్నోసార్లు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలసిన ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు నిధులు మంజూరు చేయకుండా నిర్వీర్యం అయింది. దానిపై విసిగిపోయి వైసీపీ పార్టీకి రాజీనామా చేసి టీడీపీ అధినేత చంద్రబాబు సమక్షంలో పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు, జూలకంటి బ్రహ్మారెడ్డి, నరేంద్ర వర్మ, తెనాలి శ్రావణ్ కుమార్, అరవింద్ బాబు, ఎమ్మెల్సీలు వైసీపీ చంద్రగిరి ఏసు రత్నం, పిడిఎఫ్ ఎమ్మెల్సీ కే ఎస్ లక్ష్మణరావు, బాపట్ల, గుంటూరు, పల్నాడు జిల్లా కలెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 04, ఆగస్టు 2024

# శ్రీశైల భ్రమరాంబ మల్లిఖార్జునుడి సేవలో నారా భువనేశ్వరి



- పరమ శివుడికి రుద్రాభిషేకం

శ్రీశైలం,మహానాడు:

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. శ్రీ భ్రమరాంబా సమేత మల్లికార్జునస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. శ్రీభ్రమరాంబా సమేత మల్లికార్జునస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న నారా భువనేశ్వరికి ఆలయ ఈవో పెద్దిరాజు ఆలయ మర్యాదలతో సాదర స్వాగతం పలికారు.

అర్చకస్వాములు స్వామి అమ్మవార్ల విభూతి తిలకం భువనేశ్వరికి అందించగా, నుదిటిన తిలకధారణ చేసుకున్న భువనేశ్వరి రాజగోపురం ముందు బాగంలోని ధ్వజ స్థంభానికి నమస్కరించారు. అనంతరం స్వామివారి గర్భాలయంలో స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు.

భ్రమరాంభాదేవి అమ్మవారికి కుంకుమార్చన తదితర ప్రత్యేకపూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీర్వచన మండపంలో ఏఈవో హరిదాస్ స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించి స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని అందించారు. అర్చకులు వేదపండితులు వేదాశీర్వచనలు చేసి తీర్థప్రసాదాలనిచ్చి దీవించారు. నారా భువనేశ్వరితోపాటు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి సతీమణి కూడా ఉన్నారు.

మరోవైపు తన కోసం భక్తులను ఎవరినీ ఇబ్బంది పెట్టవద్దని నారా భువనేశ్వరి శ్రీశైలం పర్యటనకు ముందు అధికారులకు సూచించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని వారిని ఇబ్బంది పెట్టవద్దని సూచించారు. తాను ఆలయానికి వస్తున్నట్లు ఎక్కువగా హడావిడి, హంగామా చేయవద్దంటూ భువనేశ్వరి శ్రీశైలం ఆలయ అధికారులకు తెలిపారు.

అనంతరం దర్శనానికి వచ్చిన భువనేశ్వరి త్వరగా దర్శనం చేసుకుని అక్కడి నుంచి వెళ్లిపోయారు. మరోవైపు ఇటీవలే సీఎం చంద్రబాబు నాయుడు కూడా శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్నారు. అనంతరం శ్రీశైలం ప్రాజెక్టు వద్ద కృష్ణమ్మకు జలహారతి సమర్పించారు.


# డెమోక్రటిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిగా కమలా హారిస్

చికాగో: అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థిగా కమలా హారిస్ ఖరార య్యారు. పార్టీ ప్రెసిడెంట్ అభ్యర్థిగా కావాల్సిన ప్రతినిధుల ఓట్లను కమలా సాధించి నట్లు ఆ పార్టీ నేషనల్ కమిటీ ఛైర్మన్ జేమ్ హారిసన్ ప్రకటించారు.

దీంతో నవంబర్ 7న జరగనున్న ప్రెసిడెన్షియల్ ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్‌తో పోటీ పడనున్నారు. అమెరి కా అధ్యక్ష ఎన్నికలలో ఒక ప్రధాన పార్టీ నుంచి అభ్యర్థిగా పోటీచేయనున్న ఇతర దేశ మూలాలున్న మహిళగా కమలా హారిస్ చరిత్రకెక్కనున్నారు.

అభ్యర్థిని ఎన్నుకునేందుకు డెమోక్రటిక్ పార్టీ ప్రతినిధుల ఓటింగ్ గురువారమే ప్రారం భమైంది. ఓటింగ్ సోమవా రం వరకు కొనసాగనుం డగా.. ఇప్పటికే అభ్యర్థి త్వానికి కావాల్సిన 2 వేల 350 ఓట్లు సాధించారు .

దీంతో ఆమెను అధికారి కంగా అభ్యర్థిగా ప్రకటిం చారు జేమ్ హారిసన్. చికాగోలో ఈనెల చివరాఖరున జరగనున్న కన్వెన్షన్‌లో ఉపాధ్యక్షు రాలు కమలా హారిస్‌కు మద్దతుగా ర్యాలీ చేయనున్నట్టు తెలిపారు.



కమలా హారిస్ అధికార నామినేషన్ ఆగస్టు 7తో ఖరారు కానుంది. ఆగస్టు 22న చికాగోలో జరగనున్న డెమోక్రటిక్ నేషనల్ కన్వెన్ష న్‌లో ప్రతినిధుల సమక్షంలో ఆమె లాంఛనంగా నామినేషన్‌ను స్వీకరిస్తారు. అదే సమావేశాల్లో తన ఉపాధ్యక్ష అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉంది.

# కౌలు రైతుల రుణాలు ఇవ్వండి

- చిట్ట చివరి కౌలు రైతుకు కూడా న్యాయం జరగాలి
- బ్యాంకులకు ధీటుగా సహకార సంఘాలను తీర్చిదిద్దాలి
- ఆప్కాబ్ వాట్సప్ బ్యాంకింగ్ సేవలు ప్రారంభించిన వ్యవసాయ, సహకార మంత్రి అచ్చెన్నాయుడు
- విజయవాడలో ఆప్కాబ్ రాష్ట్ర స్థాయి సమీక్షా సమావేశం

విజయవాడ,మహానాడు:

చిట్ట చివరి కౌలు రైతుకు కూడా న్యాయం జరగాలి.సాగు చేసే రైతుకు ప్రాధాన్యత ఇవ్వాలి. నా హయాంలో నూతన






సంస్కరణలతో రైతుల జీవితాల్లో మార్పు రావాలి. కౌలు రైతులను సహకార సంఘాల్లో సభ్యులుగా చేర్చి కౌలు రైతుల రుణాలు ఇవ్వండి.

పెత్తందారులకు కాకుండా పేదరికంలో ఉన్న రైతులకు రుణాలు ఇవ్వండి. రేపటి నుంచే పరిస్థితి మారాలి. బ్యాంకులకు ధీటుగా సహకార సంఘాలను తీర్చి దిద్దాలి.వ్యవస్థలో లోపాలు సరిదిద్దాలి.

డిజిటైలేజేషన్‌తోనే అక్రమాలకు చెక్. సహకార సంఘాల్లో అవినీతి జరిగిందని వస్తున్న వార్తలపై విచారణ జరపండి. ఆప్కాబ్ సేవలు విస్తృతం చేసేందుకు చర్యలు. ఆప్కాబ్ – డీసీసీబీ, సహకార సంఘాల ద్వారా మహిళా సంఘాలకు అధిక శాతం రుణాలను అందించండి.సహకార వ్యవస్థలో EKYC అమలు చేసి పారదర్శకంగా సేవలు అందించాలి.

# పేదలందరికీ పక్కా ఇంటి కల సాకారం చేస్తాం

- హామీ మేరకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు
- ఇంటి పట్టాల పేరుతో స్కాములకు పాల్పడ్డారు
- నిర్మాణానికిచ్చే సొమ్ములో కూడా జగన్ రెడ్డి కక్కుర్తి చాటుకున్నాడు
- కేంద్రం ఇచ్చే సొమ్మును తానిస్తున్నట్లు డ్రామాలాడాడు
- ఏడాదిలో పక్కా ఇళ్లు అందించాలని అధికారులకు మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశం

మచిలీపట్నం,మహానాడు:

పేదలకు పక్కా ఇంటి కల సాకారం చేసి తీరాల్సిందేని రాష్ట్ర గనులు, భూగర్భ & ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అధికారుల్ని ఆదేశించారు. ఈ మేరకు మచిలీపట్నంలోని నివాసంలో మున్సిపల్ కమిషనర్, ఇతర అధికారులతో సమీక్షించారు.

గత ప్రభుత్వ హయాంలో ఇళ్ల పట్టాల పేరుతో డ్రామాలు తప్ప ఎక్కడా, ఎవరికీ న్యాయం చేసింది లేదు. సెంటు పట్టాల పేరుతో భారీ స్కాములకు తెరలేపారు. అగ్గిపెట్టెల్లాంటి ఇళ్లు ఇచ్చి అవే గొప్ప అన్నట్లుగా వ్యవహరించారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదలందరికీ ఇంటి పట్టాల మంజూరుకు సిద్ధమయ్యాం. త్వరలోనే అందుకు సంబంధించిన మార్గదర్శకాలు విడుదల చేస్తాం.

ఆ మేరకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల



చొప్పున స్థలం కేటాయించేలా చర్యలు తీసుకోవాలి. నాడు ఎన్టీఆర్ పక్కా ఇంటి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఇప్పుడు మళ్లీ ఇళ్ల పండుగ ప్రారంభం కాబోతోందన్నారు. ఇళ్ల పట్టాల కేటాయింపులో అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు.

# వరద సహాయ చర్యల్లో టీడీపీ కూటమి ప్రభుత్వ వైఫల్యం

- సీఎం చంద్రబాబు కనీసం ఏరియల్ సర్వే చేయలేదు
- వైయస్సార్సీపీ మాజీ ఎంపీ మార్గాని భరత్

రాజమండ్రి,మహానాడు:



గోదావరి వరద ముంపు ప్రాంతాల్లో ప్రజలు ఎన్నో బాధలు పడుతున్నా, సహాయక చర్యల్లో టీడీపీ కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, కొన్ని చోట్ల పర్యటించిన మంత్రులు, ఎమ్మెల్యేలు బాధితులకు సాయం చేయకుండా కేవలం ఫోటోలకే పరిమితమయ్యారని, రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్ వెల్లడించారు.

అదే గతంలో తమ ప్రభుత్వ హయాంలో గోదావరి వరదలు పోటెత్తి.. ముంపునకు గురైన కూనవరం, దేవీపట్నం వంటి ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రభుత్వం తక్షణమే స్పందించి సహాయక చర్యలు మొదలు పెట్టిందని, బాధితులను ఆదుకోవడంలో నాటి సీఎం వైయస్ జగన్ వేగంగా స్పందించారని ఆయన గుర్తు చేశారు. బాధితులకు రేషన్‌తో పాటు, పరిహారం కూడా సకాలంలో అందించారని చెప్పారు.

గతంలో ప్రతి సోమవారం పోలవరం అన్న అప్పటి సీఎం చంద్రబాబు, ఇప్పుడు పదవిలో ఉన్నా.. గోదావరి వరద ముంపు ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోవడం లేదని మార్గాని భరత్ ఆక్షేపించారు. సీఎం కనీస ఏరియల్ సర్వే కూడా చేయలేదని గుర్తు చేశారు.

తమ ప్రభుత్వ హయాంలో గోదావరిలో 28 లక్షల క్యూసె క్కుల వరద వచ్చి లోతట్టు ప్రాంతాలను ముంచెత్తినా, ఆ స్థాయిలో వరద ఉన్నా, తాము బ్యాధితులను ఆదుకున్నా మని, కానీ ఇప్పుడు 16 లక్షల క్యూసెక్కుల వరద వచ్చినా, ఈ ప్రభుత్వం బాధితులను ఆదుకోవడం లేదని ఆక్షేపించారు.

# అనాథగా మిగిలిన బాలికకు రూ.10 లక్షల సాయం

- మట్టి మిద్దె కూలి ఒకే కుటుంబంలో నలుగురు చనిపోయిన ఘటనపై చలించిన సీఎం చంద్రబాబు
- బాలిక సంరక్షణ బాధ్యత తీసుకుంటామని సీఎం ప్రకటన
- నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం చిన్న వంగలి గ్రామంలో ఘటన





అమరావతి,మహానాడు:

నంద్యాల జిల్లా, చాగలమర్రి మండలం చిన్నవంగలి గ్రామంలో అర్ధరాత్రి సమయంలో మట్టి మిద్దె కూలి ఒకే కుటుంబంలో నలుగురు మృతి చెందిన ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని అన్నారు. ఇంట్లో నిద్రిస్తున్న కుటుంబంపై అర్ధరాత్రి మట్టి మిద్దె కూలడంతో వంగలి గ్రామానికి చెందిన తల్లపురెడ్డి గురుశేఖర్‌తో పాటు ఆయన భార్య, ఇద్దరు పిల్లలు చనిపోయారు. వర్షాలకు నాని మిద్దె కూలిపోయింది. దీంతో నిద్రలోనే గురుశేఖర్ తో పాటు భార్య దస్తగిరమ్మ, కుమార్తెలు పవిత్ర, గురులక్ష్మి ప్రాణాలు కోల్పోయారు. రెండో కుమార్తె తల్లపురెడ్డి గురు ప్రసన్న(15) ప్రొద్దుటూరులో 10వ తరగతి చదువుకుంటోంది. రాత్రికి రాత్రి కుటుంబంలో తల్లిదండ్రులతో సహా తోబుట్టువులు చనిపోవడంతో ప్రసన్న అనాథ అయ్యింది. ఈ ఘటనపై సమాచారం తెప్పించుకున్న ముఖ్యమంత్రి ప్రసన్నకు అండగా ఉంటామన్నారు. ప్రభుత్వం తరుపున రూ.10 లక్షల సాయం ప్రకటించారు. ప్రస్తుతం ప్రసన్న తన నాయనమ్మ తల్లపురెడ్డి నాగమ్మ(70) సంరక్షణలో ఉందని అధికారులు వివరించారు.

ప్రసన్న పేరుతో రూ.10 లక్షలు డిపాజిట్ చేయడంతో పాటు.. వృద్ధురాలైన నాగమ్మకు కూడా రూ.2 లక్ష సాయం అందించాలని సీఎం అధికారులను అదేశించారు. జిల్లా అధికారులు ఆ బాలికను కలిసి ధైర్యం చెప్పాలని సూచించారు. చిన్న వయసులో తల్లిదండ్రులను, తోబుట్టువులను కోల్పోయిన ఆ బాలికకు అండగా నిలవాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. మరోవైపు పార్టీ పరంగా కూడా ప్రసన్నకు బాసటగా నిలుస్తామని సీఎం అన్నారు. బాలిక సంరక్షణ, విద్య విషయంలో పార్టీ నుంచి కూడా అండగా ఉంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు.

# జగన్ ఉండగా.... పరుగులెందుకు దండగ!?



భోగాది వేంకట రాయుడు

పత్రికలు, మీడియాలో (సాక్షి కాదు) కొన్ని గమ్మత్తయిన విశేషాల్లాంటి వార్తలు వస్తున్నాయి. మైనింగ్ శాఖ ఎం డీ వేంకట రెడ్డి కనపడడం లేదట. ఆ మధ్య కనిపించకుండా పోయిన నరసాపురం ఎంపీడీఓ కోసం పోలీసులు రైలు పట్టాలు, కాలువలు వెదికినట్టు, ఈ వేంకట రెడ్డి కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెదుకుతున్నదట.

“మాచర్ల గాంధీ “పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరుడు 50 రోజుల నుంచి కనపట్టం లేదట. “రాయలసీమ రత్నాలు “ లాటి కొంతమంది ఇప్పటికే పరారయ్యారట. గన్నవరం మాజీ ఎంఎల్ఏ వల్లభనేని వంశీ కనపట్టం లేదంట. పోలీసులు వెదుకుతున్నా రంట. గుడివాడలో గెడ్డం గ్యాంగ్, ఆ గ్యాంగ్ లీడరు పరారంట. ఎక్కడా కనపట్టం లేదంట.

అన్నట్టు, ఐ&పీఆర్ కమిషనర్ లాటి “కనకపు సింహాసనం “ పై ఐదేళ్లపాటు కూర్చున్న విజయకుమార్ రెడ్డి అనే “మేలు జాతి సింహం “ చెప్పా చెయ్యకుండా పరారై పోయాడట. ఏంటీ వైపరీత్యం? ఎందుకిలా పరారై పోతున్నారు?

సమాజం పట్ల అన్యాయాలు, అక్రమాలు, అరాచకాలు, దౌర్జన్యాలు, అక్రమ సంపాదనలు,దోపిడీ పర్వాలకు పాల్పడ్డారా? అమానవీయ అఘాయిత్యాలు చేశారా? ఎందుకు? ఎవర్ని చూసుకుని?

“జగన్” అనే అతన్ని చూసుకునా!? ఎన్ని ఘోరాలూ.... నేరాలకు పాల్పడినా.... ఆయన ఏమీ అనడు అనా...? ఆయన ఏమీ అనడు కాబట్టి పోలీసులూ ఏమీ అనరు అనా..? పైపెచ్చు తమను ఎవడైనా ఏమైనా అంటే.... పోలీసులే తీసుకొచ్చి.... కుళ్లాబొడిచి, ఎస్సీ ఎస్టీ కేసు పెట్టి లోపలేసేస్తారు అనే భరోసా? అందుకనే కడుపుకు అన్నం తినే మనుషులు ఎవరూ చేయడానికి సాహసించని “ఈ” పనులన్నీ.... నిర్లజ్జగా, నిస్సిగ్గుగా, నిర్మొహమాటం, నిర్భీతిగా సమాజంపై బిళ్ళబీటుగా పడిపోయి చేసేశారా? పౌర సమాజం తమను చూసి ఏమనుకుంటుందో అన్న స్పృహ కూడా లేకుండా చేసేశారా?

ఇవన్నీ ఎవరిని చూసి చేశారు? అవన్నీ అంత దర్జాగా చేసినప్పుడు లేని భయం ఇప్పుడు ఎందుకు? ఇవన్నీ జగన్మోహన్ రెడ్డిని చూసి చేశారా? లేకపోతే, ఆయన “దుస్సలహా”దారుడు సజ్జల రామకృష్ణారెడ్డి అండ చూసుకుని చేశారా? లేకపోతే, వారి చుట్టూ కమ్మేసిన “రెడ్డి త్రయా”న్ని చూసి చేశారా?

వాళ్ళు ఇలా చేయమని చెప్పి, ప్రోత్సాహించారా? జగన్మోహన్ రెడ్డి, ఆయన దుష్ట చతుష్టయం 2019 లోనే కదా రాష్ట్రం మీద పడిపోయింది? ఇప్పుడు పరారై పోతున్న వారంతా... 2019కు ముందూ రాష్ట్రం లోనే ఉన్నారు కదా! అప్పుడు వాళ్ళు.... ఇంతగా బరి తెగించలేదు కదా!

ఈ ఐదేళ్లు ఇంతగా బరి తెగించడానికి వాళ్ళే కారణమైతే



బీ భయమెందుకు? “ఇదుగో.... మిమ్ముల్ని చూసే ఇన్ని అరాచకాలు చేశాం. ఇన్ని వందల, వేల కోట్లు కొల్లగొట్టాం. ఇన్ని వందల కొంపలు కూల్చాం. ఇంతమంది ని లేపేశాం. ఇంతమంది ఆడా ళ్ళను చేరిపేశాం.... ఇన్ని వందల ఎకరాలు నొక్కేశాం. చంద్ర బాబు నాయుడిని, లోకేష్‌ను పవన్ కళ్యాణ్ ను ఇన్ని వందల సార్లు తిట్టి పోశాం..... మా తప్పేం లేదు. మీ మైండ్ సెట్ ఎలా ఉంటే..... అలా చేశాం.

ఇప్పుడు కేసులు పెట్టి, పోలీసులు మా కోసం తిరుగుతున్నారు. మాకేంటి సంబంధం? మీరు చెయ్యమంటేనో.... చేసుకోమంటేనో కదా మేం చేశాం...” అని జగన్ కు, దుస్సలహాదారుడికి, దుష్ట త్రయానికీ చెప్పేయవచ్చు కదా?

అప్పుడు ఊళ్లొదిలి పెట్టి, పరారైపోవల్సిన పని లేదు కదా! ఎవరూళ్లల్లో వారు ఉంటూ.... ఏదో...”సంసార పక్షం “గా చిన్న, చితక అక్రమాలు, ఆరాచకాలూ చేసుకుంటూ... ఉన్నంతలో గౌరవంగా బతికేయవచ్చుకదా! మళ్ళీ, మానవ జన్మలు ఎత్తేయవచ్చు కదా!

ఎందుకంటే, గత ఐదేళ్లుగా సమాజం పట్ల ఘోరాపచారాలకు పాల్పడినవారు సమాజ జీవనానికి అర్హులు కారు.

4
జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 04, ఆగస్టు 2024

## ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి చొరవతో
# వవ్వేరు గ్రామానికి ఆర్‌టిసి బస్సు

- ముప్పై ఏళ్ళ తరువాత వవ్వేరు గ్రామానికి ఆర్ టి సి బస్సు సౌకర్యం
- స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్న వవ్వేరు వాసులు





**వవ్వేరు,మహానాడు:** విద్యార్థులైతే థాంక్స్ ప్రశాంతి మేడం అంటూ అభినందనలు. ఎమ్మెల్యే ప్రశాంతమ్మ సల్లగుండాల ఆ తల్లి దయతో మా ఊరికి బస్సొచ్చిందంటూ గ్రామస్థుల కృతజ్ఞతలు. ముప్పై ఏళ్ళ నుంచి బస్సు సౌకర్యం లేని వవ్వేరు గ్రామంలో ఆర్‌టిసి బస్సు హారన్ మోగడంతో వవ్వేరు వాసుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి.

బుచ్చిరెడ్డిపాళెం సమీపంలోని వవ్వేరు గ్రామానికి గత ముప్పై సంవత్సరాలుగా బస్సు సౌకర్యం లేదు. గ్రామస్థుల ఆటోల పై ఆధారపడి రాకపోకలు సాగించేవారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా తమ గ్రామానికి ఆర్ టి సి బస్సు సౌకర్యం కల్పించమని వవ్వేరు వవ్వేరు వాసులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి మొరపెట్టుకున్నారు.

కోవూరు ఎమ్మెల్యేగా అఖండ విజయం సాధించిన శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఎన్నికల హామీలు ఒక్కోకకటిగా నెరవేర్చే క్రమంలో వవ్వేరు గ్రామానికి బస్సు సౌకర్యం లేని విషయాన్ని ఆర్‌టిసి ఉన్నతధికారుల దృష్టికి తీసుకెళ్ళారు. వెంటనే స్పందించిన రాష్ట రోడ్డు రవాణా సంస్థ అధికారులు వవ్వేరు నుంచి బుచ్చిరెడ్డిపాళెంబ పట్టణానికి బస్సు సౌకర్యం కల్పించారు.

వవ్వేరు టు బుచ్చిరెడ్డిపాళెం పట్టణానికి బస్సు సర్వీసు ప్రారంభమైన నేపథ్యంలో బుచ్చిరెడ్డిపాళెం తెలుగుదేశం పార్టీ రూరల్ మరియు అర్బన్ మండల అధ్యక్షులు బత్తుల హరికృష, ఎం వి శేషయ్య గార్ల ఆధ్వర్యలో స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.

రాజకీయ నాయకుల హామీలు నీటి మీద రాతలుగా మారిన ఈ రోజుల్లో చేసిన ప్రతి హామీ నెరవేర్చే దిశగా ఎమ్మెల్యే పదవికే వన్నె తెస్తున్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట తప్పని పనితీరును వవ్వేరు వాసులు కొనియాడుతున్నారు.

నెల్లూరు డిపో-1 మేనేజర్ మురళికి ధన్యవాదాలు తెలిపారు. వవ్వేరు టు బుచ్చిరెడ్డిపాళెం బస్సు సర్వీసు ప్రారంభోత్సవ కార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాళెం తెలుగుదేశం పార్టీ రూరల్ మరియు అర్బన్ మండల అధ్యక్షుడు బత్తుల హరికృష, ఎం వి శేషయ్యలతో పాటు స్థానిక టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ చిరమన ఆంజనేయులు,జొన్నలగడ్డ శివప్రసాద్, రాజేశ్వరమ్మ, బచ్చేభాయ్, హరనాద్, తాల్లస్వామి, ప్రభాకర్, చిరమన వంశి, కంచర్ల మురళి చౌదరి, వెంకటేశ్వర్లు నాయుడు, జొన్నలగడ్డ వరలక్ష్మి, షేక్ షబ్బీర్ , షేక్ సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

# 5 లేదా 6న సాగర్ గేట్లు ఎత్తే అవకాశం...



**సాగర్,మహానాడు:** ఆల్మట్టి నుంచి 3 లక్షల క్యూసెక్కులు విడుదల అవుతుండగా, తుంగభద్ర నుంచి 2 లక్షల క్యూసెక్కుల ప్రవాహం శ్రీశైలం వైపు పరుగులిడుతూ వస్తోంది. తుంగ, భద్ర, కోయినా, ఆల్మట్టి, నారాయణపురా, జూరాల, శ్రీశైలం అన్నీ పూర్తి స్థాయిలో నిండి పొంగి పొర్లుతున్నాయి. ఆ రిజర్వాయర్ల నుంచి వచ్చే నీటిలో 60 వేల క్యూసెక్కులు పోతిరెడ్డి పాడు, మరి కొన్ని లిఫ్ట్ ఇరిగేషన్లు, కాలువల ద్వారా పోగా 5 నాటికి 4.75 క్యూసెక్కులు సాగర్ వచ్చి చేరతాయి. ఆ తర్వాత కూడా మరో వారం రోజుల పాటు రెండు లక్షల క్యూసెక్కులు వస్తూనే ఉంటాయి. సెప్టెంబరు చివరి నాటికి కూడా పూర్తి స్థాయిలో నిండి ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# పోలీసులు వైసీపీకి కొమ్ము కాస్తున్నారు

- టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా



**బాపట్ల,మహానాడు:** వైసీపీ ప్రభుత్వంలో దాడులు చేసినా పట్టించుకోని పోలీసులు మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా, మా పైనే పోలీసులు జులుం చూపిస్తున్నారని, టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా శనివారం విమర్శించారు. భట్టిప్రోలు మండలంలో వైసిపి ఇన్చార్జి వరికూటి అశోక్ బాబుకు మరియు టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా సవాళ్లు, ప్రతి సవాళ్లు మధ్య జిల్లాలో రాజకీయం వేడెక్కింది.

# ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్య


- వికసిత్ భారత్ లక్ష్యంలో భాగంగా ఎడ్యుకేషన్ లో సమూల మార్పులు
- నూతన విద్యా విధానంలో మరిన్ని మార్పులు తీసుకుని వచ్చేందుకు దేశవ్యాప్తంగా సెమినార్లు
- ఏబీఆర్ఎస్ఎం జాతీయ సహ సంఘటనా ప్రధాన కార్యదర్శి జి.లక్ష్మణ్



**అమరావతి,మహానాడు:** దేశంలో నూతన జాతీయ విద్యావిధానం పాలసీ తీసుకురావటం వల్ల ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్య అందించగలుగుతాం. భారతదేశం వేగంగా అభివృద్ధి చెందటం వల్ల విద్య లో కూడా సరైన పాలసీ విధానాన్ని తీసుకురావటం లో కీలక పాత్ర ఉంటుంది.సుమారు 4 సంవత్సరాల పాటు ఈ పాలసీపై కసరత్తు చేసిన అనంతరం తీసుకురావటం జరిగింది.
మల్టీ డిసిప్లైనరీ, రీసెర్చ్ కేంద్రాలకి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని ఈ పాలసీ యొక్క ఉద్దేశం.విద్యార్థుల్లో స్కిల్స్ పెంచాలనే ఉద్దేశంతో ఈ పాలసీ ఎంతగానో ఉపయోగపడుతుంది. వికసిత్ భారత్ లక్ష్యంలో భాగంగా ఎడ్యుకేషన్‌లో సమూల మార్పులు తీసుకురావటం మంచి పరిణామం

పేద,మధ్యతరగతి విద్యార్థులకి నాణ్యమైన విద్య అందించాలంటే ప్రభుత్వ పాఠశాలలో మార్పులు తీసుకు రావాలి. కొన్ని రాష్ట్రాలు ఈ పాలసీని అనవసరంగా వ్యతిరేకి స్తున్నారు. ఈ పాలసీపై సరైన అవగాహన చేసుకుంటే ఇదొక మంచి పాలసీ.నూతన ఎడ్యుకేషన్ పాలసీ పై ప్రతి ఒక్కరు అర్థం చేసుకుని కలిసి పనిచేయాలి. నూతన విద్యా విధానంలో మరిన్ని మార్పులు తీసుకుని వచ్చేందుకు దేశవ్యాప్తంగా సెమి నార్లు నిర్వహించి అవగాహన కూడా కల్పిస్తున్నాం

## ఒక మహానేత జీవిత సంతకం
# "మహా స్వాప్నికుడు"






విశ్వం మెచ్చిన నాయకుడుగా,విజన్ ఉన్న నేతగా పేరుపొందిన నారా చంద్రబాబునాయుడు నాల్గో సారి ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా పగ్గాలు చేపట్టి చారిత్రకెక్కారు. అయితే ఆయన జీవితమే ఓ సంక్షోభాల, సంక్షేమాల, సంక్షేమ పథకాల, అభివృద్ధి కాగడాల, చీకటి వెలుగుల, వెలుగురేఖల గెలుపు ఓటముల దుర్గమ మార్గమని నిరూపించడానికా అన్నట్టు మహాస్వాప్నికుడు అన్న గ్రంథం వెలువరించాడు విక్రమ్ పూల.

1950 ఏప్రిల్ 10 న జన్మించిన చంద్రబాబు జీవితాన్ని అనేక కోణాల్లో విపులంగా, సమగ్రంగా, సాధికారికంగా అక్షరీకరించిన అపూర్వ పరిశోధనా గ్రంథమిది. నాయకుడు అంటే రాబోయే ఎన్నికల కోసం పనిచేసే వాడు కాదు.రాబోయే తరాల కోసం పనిచేసేవాడు అన్న ఉపశీర్షికతో "మహా స్వాప్నికుడు" గ్రంథాన్ని వెలువరించడం ఒక చారిత్రక అవసరం.

"గొప్ప నాయకత్వం పటిమ,పరిపాలనా సామర్థ్యం కలిగిన నాయకులు విజయాలను చూసి పొంగిపోరు.సంక్షోభాలొస్తే కుదేలైపోరు.స్థిత ప్రజ్ఞతతో, కార్యదీక్షతో ముందుకు సాగుతారు. ఆ కోవకు చెందిన అరుదైన రాజకీయ నాయకుల్లో నారా చంద్రబాబు నాయుడు ఒకరు."అంటూ తన ముందుమాటలో పేర్కొన్నారు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు టి.డి.జనార్ధన్ .

అలాగే "చరిత్రలో కొందరు గొప్ప నాయకులు తమ మార్గంలో ఎన్ని అవాంతరాలెదురైనా వాటిని లెక్కచేయకుండా ముందుకు సాగిపోవటం ,ప్రపంచం వారివెంట నడవటం కనిపిస్తుంది.

అటువంటి మహా నేతల్లో నారా చంద్రబాబు నాయుడు ఒకరు.ఆయన తన నాలుగున్నర దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎదురైన సవాళ్ళను,సంక్షోభాలను ఎదుర్కొని వాటినే అవకాశాలు గా మలుచుకున్న తీరు ప్రతి ఒక్కరికి అత్యంత స్ఫూర్తిదాయకం"అంటూ తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు తన ముందుమాటలో అభివర్ణించారు.


ఇలా ప్రముఖుల ప్రశంసలు పొందిన "మహా స్వాప్నికుడు" గ్రంథాన్ని విక్రమ్ పూల ఎంతో కష్టించి,పరిశోధించి, విషయ సేకరణచేసి, అనేక వ్యాసాలుగా వింగడించి, విశ్లేషించి, సాధికారిక మైన 208 పేజీల బృహత్ గ్రంథాన్ని వెలువరించడం సాధారణవిషయం కాదు.ఒక్క మాటలో చెప్పాలంటే ఏ యూనివర్సిటీల్లో ఇటువంటి పరిశోధనా గ్రంథం ఇంతవరకూ వెలువడలేదు.

ఇక "మహా స్వాప్నికుడు "అన్న పరిశోధనా గ్రంథంలో 'పోరాట యోధుడు-కార్యసాధకుడు' అన్న తొలి వ్యాసంలోనే రచయిత ....

ఆయనొక అవిశ్రాంత పోరాట యోధుడు...
పడినపుడెల్లా ఉవ్వెత్తున లేచిన సముద్రకెరటం...
ఆటుపోట్లు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో ముందడుగు వేసే ధైర్యశాలి...
నాలుగున్నర దశాబ్దాల ఆయన రాజకీయ ప్రస్థానం ఆద్యంతం సమరశీలం, నిత్యనూతనం, అత్యంత స్ఫూర్తి దాయకం..
భారతదేశంలోనే కాదు...ప్రపంచ రాజకీయ చరిత్ర మొత్తం వెతికినా ఇటువంటి నాయకుడు మరొకరు కనపడరు...

అంటూ కవితాత్మక వాక్యాలతో వ్యాసాన్ని ప్రారంభిస్తారు రచయిత.

అంతేకాదు...అబ్దుల్ కలామ్ వంటి ఆదర్శపురుషుడు దేశానికి రాష్ట్రపతి కావడానికి కారణం అయ్యారని గుర్తుచేశారు.లక్షలాది సామాన్య యువత:ఐ.టి'బాట పట్టి ..ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగాలు పొంది తమ కుటుంబ ఆర్థిక స్థితిగతుల్ని మెరుగుపర్చుకోడానికి దోహదం చేశారని కొనియాడారు.నేడు కొందరు ప్రపంచంలోని అనేక దేశాలలో ఉన్నతోద్యోగాలు చేస్తూ ఉపాధి కల్పించే పారిశ్రామిక వేత్తలు



కావడానికి చంద్రబాబుగారి దూరదృష్టే కారణం అంటూ ఈ వ్యాసంలో అనేక విషయాలను పొందుపరిచారు.

అలాగే "బాల్యం నుంచే నాయకత్వ లక్షణాలు"అన్న వ్యాసంలో మనకు తెలియని అనేక అంశాలను పూల విక్రమ్ సాధికారిక స్వరంతో తెలియజేయటం ఆశ్చర్యమనిపిస్తుంది. ఇందులో చంద్రబాబునాయుడి బాల్యం,విద్యాభ్యాసం,విద్యార్థి దశ నుంచే సామాజిక,రాజకీయ కార్యకలాపాల్లో చురుకైన పాత్ర పోషించిన విధానం చక్కగా వివరించారు.అంతేకాదు చంద్రబాబు అతి చిన్న వయసులో తొలి ప్రయత్నంతోనే శాసన సభ్యుడిగా ఎన్నికైన విధానం,మంత్రిగా అవకాశం, మొదలైన అంశాలను కూలంకషంగా చర్చించి వివరించారు .

మూడో చాప్టర్ లో(వివాహం) ఎన్.టి.ఆర్ కుమార్తె భువనేశ్వరితో చంద్రబాబుకు ఎలా వివాహం కుదిరిందో, చంద్రబాబు నాయుడు తనకు సన్నిహితులైన శ్రీకాళహస్తి ఎమ్మెల్యే సుబ్రమణ్యం నాయుడును ,డా.లక్ష్మీనారాయణలను వెంటబెట్టుకొని మద్రాస్ లోని ఎన్టీఆర్ ఇంటికి ఎలా వెళ్ళారో కూడా పేర్కొన్నారు. పెళ్ళిచూపులు,చంద్రబాబు-భువనేశ్వరిల వివాహం మద్రాస్ లో అంగరంగ వైభవంగా పెళ్ళిజరిగిన విధానం ఈ వ్యాసంలో పొందు పరిచారు.మనకు తెలియని అనేక విషయాలు ఈ వ్యాసంలో విక్రం పూల కూలంకషంగా వివరించారు.

నాల్గో వ్యాసం"ఎమ్మెల్యేగా దైవసాక్షిగా ప్రమాణం"అన్న వ్యాసం చాలా విలువైనది.1978 మార్చి 15 వ తేదీ !నారా చంద్రబాబునాయుడు మొట్ట మొదటి సారిగా శాసనసభలో అడుగు పెట్టిన విషయంతో పాటు కాంగ్రెస్ పార్టీ నుంచి చంద్రబాబు సస్పెన్షన్ విషయం కూడా తెలియజేశారు.

ఈ క్రమంలో చిత్తూరు జిల్లా పరిషత్ అధ్యక్ష పదవి విషయంలో నాటి మంత్రి అమరనాథరెడ్డి, చంద్రబాబు నాయుడి వర్గాల మధ్య జరిగిన ఆధిపత్య పోరులో చంద్ర బాబునాయుడు బలపరిచిన అభ్యర్థి కుతూహలమ్మ విజయం సాధించడం,చంద్రబాబు నాయుడి కార్యదీక్ష ,రాజకీయ చతురత ఏమిటో రాష్ట్రం నలుమూలలా తెలియటం ,ఆ తర్వాత జరిగిన పరిణామాలతో సస్పెన్షన్ ఎత్తివేయడం మొదలైన అంశాలు రచయిత ఈ వ్యాసంలో సమగ్రంగా వివరించారు.

ఇక "తెలుగుదేశం ఆవిర్భావం-ఎన్నికలలో ఘన విజయం"
"1984 ఆగస్టులో నాదెండ్ల తిరుగుబాటు"
ఈ రెండు వ్యాసాలు ప్రత్యేకమైనవి.ఎన్టీఆర్ ప్రభుత్వం బర్తరఫ్ -ప్రజాస్వామ్య పరిరక్షణలో చంద్రబాబు కీలక భూమిక"
మొదలైన విషయాలు రచయిత దృశ్యాలు దృశ్యాలుగా మన కళ్ళముందు ఆవిష్కరించారు.
ఇంకా ఈ పుస్తకంలో
"తెలుగుదేశం లెజిస్లేచర్ పార్టీకి నేతృత్వం"
"సి.ఎం.గా పగ్గాలు...తొలినాళ్ళ సవాళ్ళు"
"పూలదండలకు ,సన్మానాలకు స్వస్తి,రాజకీయాల్లో నూతన ఒరవడి'
"చరిత్ర సృష్టించిన పథకాలు"
"రెండో దశ సంస్కరణలకు ఆద్యుడు...
రాష్ట్రం దిశ,దశను మార్చిన సంస్కరణలు,పథకాలు"
"విజన్ -2020 కి రూపకల్పన"
"హస్తినలో కింగ్ మేకర్"
"హైదరాబాద్ లో మైక్రోసాఫ్ట్ ఏర్పాటు"
"హైదరాబాద్ లో ఐటీ పరిశ్రమ వృద్ధికి దోహదం"
"అలిపిరిలో పునర్జన్మ"
"చరిత్రపై చంద్రబాబు చేవ్రాలు'



విక్రమ్ పూల

మొదలైన వ్యాసాలు ఎంతో విషయపుష్టితో,చారిత్రక సత్య దృష్టితో,అరుదైన పరిశోధకసంతుష్టితో, విశ్లేషనాత్మకంగా రాసి ఒక పుస్తకంగా వెలువరించిన విక్రమ్ పూల కృషి అసామాన్యం. అపూర్వం.అద్భుతం.

అసాధ్యాలను సుసాధ్యం చేయడం గొప్ప నాయకులకే సాధ్యం.అంటూ చంద్రబాబు 1998లో ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐ.ఎస్.బి)ని హైదరాబాద్‌కు రప్పించిన విధానాన్ని రచయిత "ఐ.ఎస్.బి చంద్రబాబు ఘనతే"అనే వ్యాసంలో వివరించిన తీరు చంద్రబాబు కృషిని అద్భుతంగా ఆవిష్కరించింది.

ఇక పాలనా రంగంలోనే కాక పార్టీ అధ్యక్షుడుగా చంద్రబాబు తెలుగుదేశం పార్టీని ఏవిధంగా తీర్చిదిద్దారో,పార్టీ నేతలను, కార్యకర్తలను ఏవిధంగా తీర్చిదిద్దారో, కూడా సమగ్రంగా వివరించారు.

ఎన్.టి.ఆర్ స్మృతులను శాశ్వతం చేస్తూ చేపట్టిన కార్యక్రమాలతో పాటు ,కాంగ్రెస్ ముఖ్యమంత్రులుగా పనిచేసిన వెంగళరావు,బ్రహ్మానందరెడ్డి,మర్రి చెన్నారెడ్డి,కోట్ల విజయ భాస్కర్ రెడ్డిల పేర్లతో పార్కులు,వివిధ సంస్థలు ఏర్పాటు చేసి రాజకీయాలకు అతీతంగా చంద్రబాబు పయనించిన మార్గాన్ని వివరించడం చంద్రబాబు ఔన్నత్యాన్ని ఎత్తి చూపుతుంది.

రచయిత విక్రమ్ పూల తెలుగుదేశం పార్టీతో సుదీర్ఘ అనుబంధం కలిగి ఉండటం,పార్టీ సంస్థాగత పత్రిక "తెలుగుదేశం" పక్షపత్రికను అనేక సంవత్సరాలపాటు ఎడిటర్‌గా నిర్వహించడంతో ఇందులోని అంశాలను సాధికారతతో, పరిశోధక కోణంలో, సమగ్రసమాచారంతో రాయగలిగారు. సహజంగా సీనియర్ జర్నలిస్టు కావడం చేత విక్రమ్ పూలకు వ్యాసం ఎలా మొదలుపెట్టాలో, ఎలా కొనసాగించాలో, ఎలా ముగిం చాలో బాగా తెలుసు.

అంతేకాదు సరళమైన వాడుకభాషలో సంక్లిష్టవాక్య నిర్మాణం లేకుండా అందరికీ అర్థమయ్యేలా రాయడం ఆయన శైలీవిన్యాసచతురతనే చెప్పవచ్చు..అందుకే ప్రతి వ్యాసం ఆసక్తిదాయకంగా,పాఠకులను రెప్పార్పకుండా చదివించేలా... ఉంది.

అందమైన బొమ్మలతో, మంచి డిజైనింగ్‌తో "మహా స్వాప్ని కుడు" పుస్తకాన్ని విక్రమ్‌పూల రూపొందించి మనకందించారు. చంద్రబాబుపై అనేక పుస్తకాలు వచ్చినప్పటికి "మహా స్వాప్ని కుడు" ఒక ప్రామాణిక గ్రంథంగా చరిత్రలో నిలిచి పోతుంది. ఈ పుస్తకాన్ని ప్రతి ఒక్కరూ చదివి తీరాలి.ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి, విశేష కృషి చేసి ఇంతటి అపూర్వ పరి శోధనా గ్రంథాన్ని వెలువరించిన విక్రమ్ పూల అభినందనీయుడు.


-డా.బిక్కి కృష్ణ
(రచయిత కవి,సీనియర్ పాత్రికేయుడు)
సెల్:8374439053

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 04, ఆగస్టు 2024

# వీఐపీల భారత్!

- బ్రిటన్‌లో అధికారికంగా 84 మంది వీఐపీలు ఉన్నారు!
- ఫ్రాన్స్‌లో 109 మంది వీఐపీలు ఉన్నారు!
- జపాన్‌లో 125 మంది వీఐపీలు ఉన్నారు!
- జర్మనీలో 142 మంది వీఐపీ లు ఉన్నారు!
- అమెరికాలో 252!
- రష్యాలో 312!
- చైనాలో మొత్తం వీఐపీల సంఖ్య 435!
- భారతదేశంలో మొత్తం వీఐపీల సంఖ్య 1,79,092!



**న్యూఢిల్లీ, మహానాడు:**

భారత ప్రభుత్వం వీరందరికీ 4 చొప్పున సెక్యూరిటీ గార్డ్స్ మరియు గన్ మెన్స్ ను ఫ్లైట్ బిల్లులను, విదేశీ ప్రయాణం, జల్సాల కోసం వెకేషన్, ఉచిత రవాణా, ఉచిత విద్యుత్, ఉచిత నీరు, ఉచిత ఫోన్, ఉచిత గ్యాస్, అధికార నివాసానికి ఒక క్వార్టర్ మరియు ఆఫీస్ నిర్వాహణకు ఒక క్వార్టర్ పీఎస్ఒక్కరు, పీఏ, ఒక్కరు, ఓఎస్డీ ఒక్కరు, కుక్ ఒక్కరు. ఇద్దరు అటెండర్స్, క్యాంటీన్లలో రాయితీతో కూడిన అధిక నాణ్యత గల ఆహారం కోసం ప్రభుత్వం చెల్లించే బిల్లులను ఊహించుకోండి! ఈ సొమ్ము అంతా ఎవరిది? ఎవరి సొమ్మును ఎవరి కోసం ఖర్చు పెడుతున్నారు?

ఈ సంఖ్యను దేశంలోని 29 రాష్ట్రాలలో కలిపి 290 కంటే తక్కువకు తగ్గించడం అత్యవసరం. ఇది మన దేశానికి ఉత్తమమైన సంస్కరణ! ఈ దేశంలోని సామాన్య ప్రజల కోసం ఖర్చు చేయవలసిన విలువైన జాతీయ వనరులను వృథా చేస్తున్న రాజకీయ నాయకుల నైజాన్ని ఎండగట్టండి!

# జగన్‌కు కాపులే దిక్కు!

(మొదటిపేజీ తరువాయి..)

రామకృష్ణారెడ్డి నిర్వహిస్తే, సంబంధిత శాఖల మంత్రులది ప్రేక్షకపాత్ర. చంద్రబాబు–లోకేష్–పవన్‌పై ఆయన చెలరేగిపోయేవారు. పేరుకు హెూంమంత్రి ఉన్నా పెత్తనమంతా ఆయనదే.

జగన్ కూడా మంత్రులకు అపాయింట్‌మెంట్ ఇవ్వకుండా, ఆయనొక్కరితోనే మాట్లాడతారు. ఒక్కముక్కలో చెప్పాలంటే ఆయనను కలిస్తే, జగనన్నను కలిసినంత పుణ్యం అన్న భావన. సీఎం, మంత్రుల పేషీల వద్ద కనిపించని జనం, ఆయన ఆఫీసులో కిటకిటలాడేవారు. అధికారం పోయిన తర్వాత అంతలావు సజ్జల సైలంటయ్యారు. అసలు ఆయనచ్చిన సలహాల వల్లే పార్టీ మునిగిపోయిందని, సీఎంఓ కార్యదర్శి ధనంజయరెడ్డి పెత్తనం కూడా పార్టీ కొంపముంచిందని వైసీపీ మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు బాహాటంగానే విరుచుకు పడ్డారు.

అందులో ధనంజయరెడ్డి రిటైరయిపోగా, సజ్జల అజ్ఞాతంలోకి వెళ్లారు. ఇక సోషల్‌మీడియాలో చంద్రబాబు–లోకేష్–పవన్ వ్యక్తిత్వహననానికి, నాయకత్వం వహించిన సజ్జల కొడుకు భార్గవరెడ్డి కూడా పత్తా లేరు.

ఇక ఉత్తరాంధ్ర, కోస్తాలో అంతులేని అపరిమిత అధికారం అనుభవించిన విజయసాయిరెడ్డి, వైవి సుబ్బారెడ్డి ఇప్పుడు అంతగా కనిపించడం లేదు. సుబ్బారెడ్డి అప్పడప్పుడు జగన్ పక్కన ఫొటోలో కనిపిస్తుండగా, విజయసాయిరెడ్డి ట్విట్టర్‌కు పరిమితయ్యారు. ఆయనకు మన‘శాంతి’లేకుండా చేసిన ఆరోపణల వ్యవహారంతో, ఒకసారి మీడియాముందుకొచ్చారు. ఇక సీమను కంటితో శాసించిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పీకల్లోతు ఆరోపణలు, కేసుల్లో ఇరుక్కుని, చివరకు సొంత నియోజకవర్గంలో కూడా కాలుపెట్టని విషాదం.

ఐదేళ్ల జగన్ జమానాలో టీడీపీ–జనసేన, బాబు–పవన్–లోకేష్‌పై నోరు పారేసుకుని, బూతులు మాట్లాడి చెలరేగిపోయిన రోజా, కొడాలి నాని, జోగి రమేష్, వల్లభనేని వంశీ ఇప్పుడు పత్తాలేకుండా పోయారు. రోజా చెన్నై, హైదరాబాద్‌లో ఎక్కువకాలం గడుపుతుండగా, వల్లభనేని వంశీ పరారీలో ఉన్నారు. గుడివాడ నాని భూతద్దం వేసి వెతికినా కనిపించడం లేదు.

ఈ నేపథ్యంలో కాపు ద్వేషిగా ఆ సామాజికవర్గంలో ముద్రపడ్డ జగన్‌కు, విచిత్రంగా కాపునేతలే దిక్కయిన వైనం పార్టీ వర్గాల్లో చర్చనీయాంశమయింది. అధికారంలో ఉండగా అన్నీ అనుభవించిన రెడ్లు.. ఇప్పుడు కూటమి సర్కారుపై మాట్లాడేందుకు వణికిపోతుండగా, కాపు నేతలతో ప్రెస్‌మీట్లు పెట్టిస్తున్న వైచిత్రి విమర్శలకు దారితీస్తోంది.

మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్‌నాథ్, అంబటి రాంబాబు, పేర్ని నాని మాత్రమే ఇప్పుడు వైసీపీకి దిక్కయ్యారు. కూటమి సర్కారుపై నాయకత్వం వీరితోనే విమర్శలు చేయించడంపె, కాపు వర్గాలు విస్మయం వ్యక్తం చేస్తున్నాయి. అధికారంలో ఉండగా పెత్తనం అనుభవించిన రెడ్లను వాడుకోకుండా, పనికిరానివారంటూ మంత్రివర్గం నుంచి తొలగించిన కాపునేతలే మీకు దిక్కయ్యారా? అంటూ విమర్శల వర్షం కురిపిస్తున్నారు.

అప్పుడు రోజూ ప్రెస్‌మీట్లు పెట్టిన సజ్జల ఏమయ్యారు? సోషల్‌మీడియా ద్వారా కూటమిపై నిప్పులు చెరిగిన సజ్జల భార్గవరెడ్డి ఎక్కడున్నారు? ఉత్తరాంధ్ర–కోస్తాలో పెత్తనం చేసి, అన్ని పదవులు అనుభవించిన విజయసాయిరెడ్డి, వైవి సుబ్బారెడ్డి ఏమైపోయారు? పదవులు అనుభవించిన వారితో విమర్శలు చేయించకుండా, కాపులను ద్వేషించిన జగన్.. అదే కులం నేతలతో ఎలా ప్రెస్‌మీట్లు పెట్టిస్తారని ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు.

‘పదవులు రెడ్లకు, పల్లకీమోత కాపులకా? ఇప్పుడు కాపు నేతలతో కూటమిని తిట్టించి రెడ్లను కాపాడుతున్నారా? పదవులు అనుభవించిన రెడ్లతో కూటమిని ఎందుకు తిట్టించరు? అంటే మీ కులం వాళ్లు క్షేమంగా ఉండాలి. కాపులు కేసులు పెట్టించుకుని నాశనం కావాలా?’ అని విమర్శిస్తున్నారు.

ఇదిలా ఉండగా..కాపు వర్గానికి చెందిన సీనియర్ నేత, ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు ఎక్కడా కనిపించకపోవడంపై పార్టీలో చర్చనీయాంశమయింది. ఆయన అల్లుడు కిలారి రోశయ్య ఇటీవల పార్టీకి గుడ్‌బై చెప్పిన విషయం తెలిసిందే. ఎంతో అనుభవం ఉన్న ఉమ్మారెడ్డి సేవలను వినియోగించుకోకుండా అవమానించిన నాయకత్వం.. చివరకు ఆయనకు కౌన్సిల్‌లో విపక్ష నేత కూడా ఇవ్వకుండా, రెడ్డికి పట్టం కట్టి ఉమ్మారెడ్డిని పక్కనపెట్టిందంటున్నారు.

# అమరావతిలో భూముల ధరలు
# ఆకాశంలో ఉన్నాయన్న ప్రచారం తప్పు

- సీఆర్డీఏలో ఉన్న సమస్యలపై సవరణలు
- అమరావతి రైతు ఐక్యకార్యాచరణ సమితి అధ్యక్షుడు మాదల శ్రీనివాసరావు
- కూటమి విజయం సాధించిన తర్వాత ఐక్యకార్యాచరణ సమితి మొదటి సమావేశం
- అమరావతి ఉద్యమంలో అసువులు బాసిన వారికి శ్రద్ధాంజలి



**గుంటూరు,మహానాడు:**

అమరావతి రాజధాని అభివృద్ధి కోసం నిధులు మంజూరు విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సానుకూలంగా ఉండటం ముదాహం. అమరావతి ఐక్యకార్యాచరణ సమితి హక్కులపై కూటమి ప్రభుత్వం అన్నిరకాల సహాయ సహకారాలు ఇవ్వడానికి సిద్ధం అని తెలపడం సంతోషంగా ఉంది.

కేంద్రం అమరావతి కిగెజిట్, బౌండ్రిలు అనగా హద్దులు ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. గత 5సం.ల వైసీపీ విధ్వంసకర పాలన నుంచి అమరావతి అభివృద్ధి వైపు పరుగులు పెట్టడానికి సిద్ధమైన రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

రాబోయే రోజుల్లో అమరావతి అభివృద్ధి ప్రణాళికను ఎలా చేస్తారనే విషయాలపై ముఖ్యమంత్రితో సమావేశం ఏర్పాటు చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. సీఆర్డీఏలో ఉన్న సమస్యలపై సవరణలు చేయాల్సినవి ఉన్నాయని, వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రిని కోరారు. గత 8 సం.ల. క్రితం విజయదశమి రోజున జరిగిన అమరావతి శంకుస్థాపన తర్వాత రైతులకు టీడీపీ హయాంలో మాత్రమే పనులు ముమ్మరంగా జరిగాయి.

ఇప్పటి కూటమి ప్రభుత్వం త్వరలోనే రైతులకు ఇచ్చిన ప్లాట్లు కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అమరావతి అభివృద్ధి పేరుతో కొంతమంది మోసగాళ్ళు, భూముల ధరలు ఆకాశంలో ఉన్నాయని ప్రచారం చేయడం తగదని హితవు పలికారు.

# ఐటీ రిటర్నుల దాఖలులో సరికొత్త రికార్డు

- జులై 31 నాటికి మొత్తం 7.28 కోట్ల రిటర్నులు
- జులై 31న ఒక్కరోజే 69.92 లక్షల మంది దాఖలు
- 58.57 లక్షల మంది తొలిసారి రిటర్నులు ఫైల్

**న్యూఢిల్లీ, మహానాడు:**

ఐటీ రిటర్నుల దాఖలులో సరికొత్త రికార్డు నమోదైంది. 2023–24 ఆర్థిక సంవత్సరానికి రిటర్నుల దాఖలుకు చివరిరోజైన జులై 31 నాటికి మొత్తం 7.28 కోట్ల రిటర్నులు దాఖలైనట్లు ఆదాయపు పన్ను శాఖ తెలిపింది. ఇప్పటివరకు ఇదే అత్యధికమని పేర్కొంది. గతేడాది 6.77 కోట్లతో పోలిస్తే ఈసారి దాదాపు 50 లక్షల రిటర్నులు అధికంగా దాఖలైనట్లు ఐటీ శాఖ పేర్కొంది.

2024–25 మదింపు సంవత్సరంలో వచ్చిన 7.28 కోట్ల రిటర్నుల్లో 5.27 కోట్ల రిటర్నులు కొత్త పన్ను విధానంలోనే దాఖలైనట్లు ఐటీ శాఖ తెలిపింది. పాత పన్ను విధానంలో కేవలం 2.01 కోట్ల రిటర్నులు ఫైల్ అయ్యాయని పేర్కొంది. రిటర్నుల దాఖలుకు చివరిరోజైన జులై 31న ఒక్కరోజే 69.92 లక్షల మంది దాఖలు చేసినట్లు తెలిపింది. మొత్తం రిటర్నుల్లో 58.57 లక్షల మంది తొలిసారి రిటర్నులు ఫైల్ చేశారని వెల్లడించింది. పన్ను పరిధి పెరిగిందనడానికి ఇదే సంకేతంగా నిలుస్తోంది.

పన్ను రిటర్నుల దాఖలును సులభతరం చేస్తూ కొత్త పన్ను విధానాన్ని కేంద్రం తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఎలాంటి మినహాయింపులూ చూపించుకోవడానికి వీల్లేని ఈ పన్ను విధానాన్ని యేఏటికాయేడు మరింత ఆకర్షణీయంగా మారుస్తున్నారు. తాజా బడ్జెట్‌లోనూ స్టాండర్డ్ డిడక్షన్‌ను రూ.50 వేల నుంచి రూ.75వేలకు పెంచారు. అలాగే, ట్యాక్స్ స్లాబులను సవరించారు. దీంతో కొత్త పన్ను విధానం వైపు మొగ్గు చూపే వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. రిటర్నుల ఫైలింగ్‌లోనూ ఇది స్పష్టమవుతోంది.

**రైళ్లలో చిన్న పిల్లల బెర్తులు..**

రైళ్లలో తల్లుల ప్రయాణాన్ని సౌకర్యవంతంగా మార్చేందుకు పిల్లల కోసం బేబీ బెర్తులను ప్రయోగాత్మకంగా అందుబాటులోకి రైల్వే శాఖ తీసుకువచ్చింది.




**టీటీడీ చీఫ్ విజిలెన్స్ సెక్యూరిటీ అధికారిగా ఐపీఎస్ శ్రీధర్. ఉత్తర్వులు ఇచ్చిన ఏపీ ప్రభుత్వం**



# విద్యుత్ రంగంలో సంస్కరణలు
# మొదలు పెట్టింది చంద్రబాబునాయుడే

- 2014-19 మధ్య కాలంలో తూర్పులో 8 విద్యుత్ సబ్ స్టేషన్లను నిర్మాణం చేశాం
- విద్యుత్ రెవెన్యూ కార్యాలయ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్



**విజయవాడ,మహానాడు:**

విద్యుత్ రంగంలో సంస్కరణలు మొదటిగా మొదలు పెట్టింది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడేనని తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామమోహన్ అన్నారు.

శనివారం ఉదయం 3వ డివిజన్ పరిధిలోని కనకదుర్గా నగర్లో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పర్యటించి స్థానికులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం కనకదుర్గా నగర్ నూతనంగా నిర్మాణం చేసిన విద్యుత్ బిల్లుల వసూలు కేంద్రాన్ని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ విద్యుత్ రంగంలో మొట్టమొదటి సారిగా సంస్కరణలను ప్రవేశపెట్టి నాణ్యమైన విద్యుత్ను వినియోగదారులకు అందచేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడేదనని అన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే ముందుగా మన రాష్ట్రంలోనే విద్యుత్ సంస్కరణలను చంద్రబాబునాయుడు మొదలు పెట్టారన్నారు.

గతంలో తాను ఎంపీ, ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఏ గ్రామానికి వెళ్ళినా మొదటిగా ఎదురయ్యేది విద్యుత్ సమస్య లేనని అన్నారు. సక్రమంగా విద్యుత్ సరఫరా లేకపోవడం లేదా నాణ్యమైన విద్యుత్ అందడం లేదని ప్రజలు చెప్పేవారని అన్నారు. ఈ వ్యవస్థలో పలు సంస్కరణలు ప్రవేశపెట్టి ప్రతి ఒక్క వినియోగదారుడికి నాణ్యమైన విద్యుత్ అందించాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భావించి ముందుకు సాగారన్నారు.

ఇప్పుడు నాణ్యమైన విద్యుత్ను రాష్ట్రం మొత్తం అందివ్వగలుగుతున్నారని చెప్పారు. 2014 సంవత్సరంలో ఈ విద్యుత్ సబ్ స్టేషన్ పరిసరాల్లోకి రావడానికి కూడా స్థానికులు భయపడేవారని చెప్పారు. ఎక్కడ విద్యుత్ వైర్లు తగిలి షాక్ కొడుతుందోనని పిల్లలను ఇటువైపునకు పంపే సాహసాన్ని తల్లిదండ్రులు చేసేవారు కాదన్నారు. ఇప్పుడు పూర్తిస్థాయిలో ఆధునీకరణ చేయడంతో పిల్లలు సైతం ఈ విద్యుత్ సబ్ స్టేషన్కు ధైర్యంగా రావచ్చునని అన్నారు.

2014–19 సంవత్సరంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో తూర్పు నియోజకవర్గంలో 8 నూతన విద్యుత్ సబ్ స్టేషన్లను నిర్మాణం చేశానని చెప్పారు. ఈ విద్యుత్ సబ్ స్టేషను మోడరన్ విద్యుత్ సబ్ స్టేషన్గా నిర్మాణం చేశామన్నారు. ఇలాంటి విద్యుత్ సబ్ స్టేషన్లను మరిన్ని నిర్మాణం చేస్తామని చెప్పారు.

విద్యుత్ శాఖ ఎస్.ఈ మురళీమోహన్ మాట్లాడుతూ నూతన విద్యుత్ సబ్ స్టేషన్ను ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చేతుల మీదుగా ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ విద్యుత్ సరఫరాతో పాటుగా ఈ కేంద్రంలో విద్యుత్ బిల్లులను కూడా వినియోగదారులు చెల్లించవచ్చునని అన్నారు. 3600 సర్వీస్లతో విద్యుత్ సబ్ స్టేషన్నుప్రారంభించామన్నారు. డీ.ఈ. హరిబాబు మాట్లాడుతూ విద్యుత్ బిల్లుల చెల్లింపుతో పాటుగా విద్యుత్ శాఖకు సంబంధించిన ఏ ఇతర సమస్యలనైనా ఈ కేంద్రానికి వచ్చిన వినియోగదారులు పరిష్కరించుకోవచ్చునని చెప్పారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్, తాడి బాబూరావు, గుత్తికొండ కృష్ణమోహన్, గుల్లపల్లి నారాయణ రావు, గుత్తికొండ మోహనరావు, యలమంచిలి పండు, దాడి సుబ్బారావు, యలమందరావు, సీతారామయ్య, గోగినేని రాజేంద్రప్రసాద్, కె.మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



**అన్న క్యాంటీన్‌కు రూ.2 లక్షలు విరాళంగా అందించిన విజయవాడకు చెందిన పర్చూరి రాజబాబయ్య, కమల కుమారి**






**హర్యానా రాష్ట్రంలోని పంచ్ కులలో ప్రారంభమైన ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (IJU) జాతీయ కౌన్సిల్ సమావేశాలకు దేశంలోని 20రాష్ట్రాల నుండి హాజరైన ప్రతినిధులు...**

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 04, ఆగస్టు 2024





# హ్యాండ్‌లూమ్ పరిశ్రమకు పూర్వవైభవం తీసుకొస్తాం

- చేనేతలే పట్టుచీరలను విక్రయించేలా చేస్తాం
- ప్రత్యేక వెబ్ సైట్ ద్వారా మార్కెటింగ్ అవకాశాలను పరిశీలిస్తున్నాం
- మన ఆడ బిడ్డ సవితమ్మ చేనేత మంత్రిగా ఉన్నారు
- మంత్రులు లోకేష్, సత్యకుమార్ ల దృష్టికి సమస్యల్ని తీసుకెళ్తా
- చేనేతల సమావేశంలో పరిటాల శ్రీరామ్ హామీ

ధర్మవరం,మహానాడు:

చేనేతల్ని ప్రపంచ పటంలో నిలిపిన హ్యాండ్ లూమ్స్ వ్యవస్థ మసకబారుతోందని.. దీనికి మళ్లీ పూర్వ వైభవం తీసుకొస్తామని ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చేనేతలతో ఆయన సమావేశం నిర్వహించారు. హ్యాండ్ లూమ్స్ పై ఆధారపడ్డ చేనేతలు తమ సమస్యలు చెప్పుకుని ఆవేదన వ్యక్తం చేశారు. ముడిసరకు ధరలు పెరిగిపోయాయని, కూలీల ధరలు కూడా పెరిగాయాయని.. అందునా పవర్ లూమ్స్ వలన హ్యాండ్ లూమ్స్ కి గిరాకీ తగ్గుతోందన్నారు.

ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ గత ఐదేళ్లుగా చేనేతలు ఈ సమస్యలు తన దృష్టికి తీసుకొస్తున్నారని.. గత ప్రభుత్వ నిర్వాకం వలన చేనేతలకు మరింత అన్యాయం జరిగిందన్నారు. అందుకే ఇప్పుడు హ్యాండ్ లూమ్స్‌ను పరిరక్షించడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు.

ధర్మవరంలో నేతన్నలే పట్టు చీరలను రిటైల్‌లో అమ్ముకునేందుకు ప్రత్యేక వసతిని ఏర్పాటు చేయబోతున్నామన్నారు. చేనేతలకు నైపుణ్య శిక్షణ కేంద్రాల ద్వారా శిక్షణ ఇప్పించి.. మెరుగైన పట్టు చీరల తయారీకి అవకాశాలు పరిశీలిస్తామన్నారు.

ధర్మవరం పట్టుచీరలకు ప్రత్యేక వెబ్ సైట్ ద్వారా మార్కెటింగ్ అవకాశాలను పరిశీలిస్తున్నామని వివరించారు. చేనేత మంత్రిగా మన ఇంటి ఆడబిడ్డ సవితమ్మ కావడం మనకు మరింత మంచి కల్గుతుందన్నారు. త్వరలోనే చేనేత సమస్యలను మంత్రులు నారాలోకేష్, సత్య కుమార్, సవితమ్మ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకుందామన్నారు. చేనేత కార్మికుల పిల్లలకు ఉన్నత విద్యను అందించడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి.. ప్రత్యేక ప్రణాళిక అమలు చేయాలని కోరుతామన్నారు.

పార్టీలకతీతంగా పట్టణ స్థాయిలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి.. చేనేత సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించే విధంగా ముందుకు వెళ్తామని శ్రీరామ్ వారికి భరోసా కల్పించారు. చేనేత కార్మికులకు ఇంటి నిర్మాణంతో పాటు సొంత మగ్గం ఏర్పాటు చేసుకోవడానికి ప్రత్యేక వర్క్ షెడ్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామన్నారు.

# జాబ్ క్యాలండర్‌కు చట్టబద్ధత ఏది?

- రుణమాఫీ అంశం క్లారిటీ లేదు
- భట్టి విక్రమార్క కు కేంద్ర ఇరిగేషన్ శాఖ మంత్రి గా ఇవ్వాలని కోరుతున్న
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి

హైదరాబాద్,మహానాడు:

నిన్నటి వరకు జరిగింది బడ్జెట్ సమావేశాలు కావు, అవి బుల్డోజ్ చేసే వాటిలా ఉన్నాయి. జీరో ఆవర్ మొత్తానికే రద్దు చేశారు. కేవలం 6 రోజులే సభలు సాగాయి. 16 మంది మంత్రులు మాట్లాడాల్సిన అంశం పై చర్చనే జరగలేదు.నాకు అవకాశమే ఇవ్వలేదు. అన్యాయంగా నేను మాట్లాడకుండా నా గొంతు నొక్కే ప్రయత్నం చేశారు. ఏ రోజు ఏ ఒక్క విప్ కూడా ప్రతిపక్షాలతో మాట్లాడలేదు.

ప్రజా సమస్యల మీద మాట్లాడుదాం అంటే మైక్ కట్ చేశారు. మార్షల్స్ ను పెట్టీ మమ్మల్ని బయటికి పంపించారు. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన భాష, ఆయన తీరు హావభావాలు మొత్తం చూసి నాకు బాధేసింది. అసెంబ్లీ నడిచిన తీరు, ప్రభుత్వంలో ఉన్న నాయకులు మాట్లాడిన భాషను సైతం అక్బరుద్దీన్ ఒవైసీ కూడా అభ్యంతరం వ్యక్తం చేశారు.

సబ్జెక్ట్ మంచిగా మాట్లాడుతున్నారు ప్రతిపక్షాలు పై చేయి అవుతుంటే మమ్మల్ని ఆపే ప్రయత్నం చేసి, చర్చను మరుగున పడేసారు. ఈ సభ మొత్తం జరిగింది కేసిఆర్‌ను తిట్టడం, గత ప్రభుత్వాన్ని నిందించటం, మమ్మల్ని బెదిరించటంతోనే సరిపోయింది.

నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వలేదు. జాబ్ క్యాలండర్ లో స్పష్టత లేదు. రైతు భరోసా నిధుల మాటే లేదు. జాబ్ క్యాలండర్ కు చట్టబద్ధత ఏది? రుణమాఫీ అంశం క్లారిటీ లేదు..




మైక్ ఇవ్వరు, అడిగితే మార్షల్‌లను పెట్టీ యెత్తి పడేశారు. భట్టి విక్రమార్క కు కేంద్ర ఇరిగేషన్ శాఖ మంత్రి గా ఇవ్వాలని ప్రధాని మోడీని కోరుతున్న 75 కోట్లతో 1.50 లక్షల ఎకరాలకు నీళ్ళు ఇవ్వొచ్చని డిప్యూటీ సిఎం భట్టి అంటున్నారు. ఇతనికి నోబుల్ ప్రైజ్ ఇవ్వొచ్చు. ఇంత అనుభవం ఉంది భట్టి విక్రమార్కకు.

# ఇదే మహాభారత సారాంశం

లక్షల శ్లోకాలు గల మహాభారత సారాంశం...
తొమ్మిది వాక్యాలలో..
మీరు ఏ మతస్తులు అయినా, స్త్రీ లేక పురుషుడు అయినా, బీదా ధనిక అయినా ఏ ప్రాంతం వారైనా సరే..
ఆణిముత్యాలు వంటి ఈ తొమ్మిది వాక్యాలలో మహాభారత సారాంశం తెలుసుకోండి.

- మీ పిల్లల అంతులేని వాంఛలు, గొంతెమ్మ కోరికలు తీర్చుకుంటూ పోతే కాలక్రమేణా వారు అదుపు తప్పి,మీ ఆధీనంలోంచి దూరం అవుతారు..వారి ఆధీనంలో కి మీరు వెళ్తారు..
  **ఉదా "కౌరవులు."**
- నువ్వు ఎంత బలవంతుడు అయినా,ఎంత శక్తివంతమైన ఆయుధాలు కలిగి ఉన్నప్పటికీ.. ఎన్నో నైపుణ్యాలు కలిగినప్పటికీ.. వాటిని అధర్మం కోసం వినియోగిస్తే..అవి నిరుపయోగమవుతాయి.
  **ఉదా: కర్ణుడు**
- యోగ్యత తెలుసుకోకుండా పుత్ర వాత్సల్యం తో అనర్హునికి అపారమైన జ్ఞానాన్ని అందిస్తే వినాశం జరుగుతుంది.
  **ఉదా.. అశ్వత్థామ.**
- పాత్రత తెలుసుకోకుండా విచక్షణా రహితంగా హామీలు ఇస్తే వారికి జీవితాంతం లోబడి బానిస గా చేతులు ముడుచుకొని శక్తిసామర్థ్యాలు ఉన్నప్పటికీ నిర్వీర్యుడై బ్రతకవలసి వస్తుంది.
  **" భీష్ముడు."**
- సంపద, శక్తి, అధికారం మరియు తనను బలపరిచే వారి సమస్తము దురహంకారంతో అధర్మంగా వినియోగిస్తే వినాశం జరుగుతుంది.



**"దుర్యోధనుడు "**

- స్వార్ధపరుడు, రాగద్వేషాలు గలవాడు,గర్విష్టి, జ్ఞానం కలిగిన వాడు అయినా తనవారి పట్ల వల్లమాలిన అభిమానం గల అంధునికి రాజ్యాధికారం ఇస్తే వినాశం జరుగుతుంది.
  **ఉదా: ధృతరాష్ట్రుడు**
- తెలివితేటలకి ధర్మం, సుజ్ఞానం తోడైతే విజయం తప్పక లభిస్తుంది.
  **ఉదా: అర్జునుడు.**
- మోసం,కపటం, జిత్తులమారి ఆలోచనలు అన్ని వేళలా చెల్లవు.
  **ఉదా: శకుని**
- నీవు నైతిక విలువలు పాటిస్తూ, సక్రమ మార్గంలో ప్రయాణం చేస్తూ నీ ధర్మం నువ్వు చేస్తూ ఉంటే ఏ శక్తీ నీకు హానిచేయదు.
  ఉదా : యుధిష్ఠిరుడు.

**"సర్వే జనాః సుఖినోభవంతు"**

# దటీజ్ రేవంత్!

(రాములు)

ఇది మీకు తెలుసా .. కుక్క తోకను ఆడించాలి కానీ, తోక కుక్కను ఆడించకూడదు అనేది సామెత. శుక్రవారం క్రెడాయ్ కార్యక్రమానికి ప్రభుత్వం తరఫున ఎవ్వరూ హాజరుకాక పోవడం ఇందుకు సంకేతం.

దీని ద్వారా పరోక్షంగా తాను ఎవరికి దగ్గరయ్యేది లేదు, ఎవ్వరికీ లొంగేదీ లేదు అనే సంకేతాన్ని సీఎం రేవంత్ రెడ్డి పంపించారు. వ్యాపారస్తులు వ్యాపారం చేసుకోవాలి. ఉద్యోగులు ఉద్యోగం చేసుకోవాలి. మాలాంటి రాజకీయ నాయకులు రాజకీయాలు చేయాలి. కానీ, ఒకదానితో మరొకటి ముడిపెట్టే ప్రయత్నాలు ఇకపై మానుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి



విస్పష్టంగా చెప్పి నట్లు విశ్వసనీయ సమాచారం.

జీవితంలో, రాజకీయాల్లో ఢక్కాముక్కీలు తిన్న సీఎం రేవంత్ రెడ్డికి పరిపాలన పట్ల సంపూర్ణ అవగాహన ఉన్నట్లు ఈ ఘటనతో స్పష్టమవుతుంది.

# భోజనం తరువాత వంద అడుగులు..

శతపావళి..అంటే భోజనం తరువాత వంద అడుగులు వేయడం. ఆయుర్వేదంలో శతపావళి వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. ఇది మీ జీర్ణక్రియను చక్కగా ఉంచుతుంది. జీవనశైలికి సంబంధించిన అనేక వ్యాధులు రాకుండా ఉంటాయి. తిన్న తర్వాత 100 అడుగులు నడవడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇక్కడ తెలుసుకోండి.

శతపావళి అంటే..

శతపావళి అనే పదం మరాఠీ భాషకు చెందినది. శత అంటే వంద, పావళి అంటే అడుగులు. వంద అడుగులు వేయడం అని అర్థం. భోజనం తరువాత నడవడం అని చెప్పడానికి ఈ పదాన్ని వాడతారు. మీరు తిన్న ఆహారం సరిగా జీర్ణం కాకపోతే సంపూర్ణ పోషణ లభించదు. ఆరోగ్యంగా ఉండటానికి, ఆహారం బాగా జీర్ణం కావడం చాలా ముఖ్యం. ఆయుర్వేదంలో జీర్ణవ్యవస్థను చక్కగా ఉంచడానికి అనేక పద్ధతులు సూచించారు. శతపావళి జీర్ణక్రియతో ముడిపడి ఉన్న ఒక ప్రక్రియ. దీని వల్ల ఆరోగ్యానికి మరెన్నో ప్రయోజనాలు ఉన్నాయి.



### భోజనం తరువాత నడిస్తే లాభాలు..

తిన్న తర్వాత అపానవాయువు, మలబద్ధకం వంటి జీర్ణక్రియకు సంబంధించిన సమస్యలు ఉంటే భోజనం చేశాక 100 అడుగులు నడవడం అలవాటు చేసుకోండి. భోజనం చేసిన వెంటనే జీర్ణ క్రియ మొదలవుతుంది. ఆ ప్రక్రియకు కావలసిన ఎంజైములు విడుదలవడం మొదలవుతుంది. భోజనం తిన్నాక నడవడం వల్ల పొట్టలో చేరిన గ్యాస్ మొత్తం బయటకు పోయేందుకు వీలు కల్పించినట్టు అవుతుంది. ఇది మెరుగైన జీర్ణక్రియకు ఉపయోగపడుతుంది. ఇలా భోజనం తిన్నాక నడవడం వల్ల సాధారణంగా వచ్చే ఎసిడిటీ లేదా అజీర్ణం వంటి సమస్యలు రాకుండా అడ్డుకోవచ్చు.

### మెరుగైన నిద్ర..

రాత్రి భోజనం చేసిన తర్వాత 100 అడుగులు వేయడం వల్ల నిద్ర మత్తుగా పట్టే అవకాశం ఉంటుంది. మీ ఇంట్లో కొన్ని నిమిషాలు పాటు ఉత్త పాదాలతో నడవండి. ఇది శరీరంలో రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది. సుఖంగా నిద్రపోవడానికి సహాయపడుతుంది.

### డయాబెటిస్ అదుపులో..

టైప్ 2 డయాబెటిస్‌తో బాధపడుతున్న వ్యక్తులు భోజనం చేశాక కచ్చితంగా 100 అడుగులు నడవాలి. ఇది ఆహార పదార్థాల విచ్ఛిన్నం కారణంగా రక్తంలో చక్కెర స్థాయిలు అమాంతం పెరగకుండా అడ్డుకుంటుంది. శారీరకంగా చురుకుగా ఉండేలా చూస్తుంది. రక్తంలో ఉన్న అదనపు గ్లూకోజ్ ను వినియోగిస్తుంది. కాబట్టి డయాబెటిస్ అదుపులో ఉంటుంది.

### బరువు తగ్గేందుకు..

రాత్రి భోజనం చేసిన తర్వాత పావుగంట పాటు నడవడం వల్ల ఆరోగ్యకరమైన జీవితాన్ని పొందవచ్చు. ముఖ్యంగా బరువు తగ్గడానికి ఇది ఎంతో సహాయపడుతుంది. బరువు తగ్గేందుకు అత్యంత ప్రభావంతమైన మార్గాలలో భోజనం చేశాక వంద అడుగులు నడవడం అనేది ఒకటి. మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుతుంది.

ఆయుర్వేదంలో శతపావళికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. మీ జీవితంలో కూడా దీనికి ప్రాముఖ్యత ఇచ్చి భోజనం చేసిన వెంటనే 100 అడుగులు నడవడం అలవాటుగా మార్చుకోండి. ఒక నెల రోజుల్లోనే మీకు దీని గొప్పతనం తెలుస్తుంది. మీ ఆరోగ్యంలో కూడా ఎన్నో మార్పులు వస్తాయి.

# చెప్పులు కుట్టే చేతులు చరిత్రను సృష్టించేలా చేశారు

- వర్గీకరణ అమలు చేసింది మొట్టమొదట ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే
- ఏబీసీడీ వర్గీకరణ సాధించే కృషిలో "బాబు" మార్క్ ఎనలేనిది
- ఎస్సీ వర్గీకరణకు సహకరించిన చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన బక్కని నర్సింహులు
- తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు

షాద్ నగర్, మహానాడు:

చెప్పులు కుట్టే చేతులు చరిత్ర సృష్టించాలి.. మళ్లీ వర్గీకరణ జరిగితేనే అది సాధ్యమవుతుంది అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాదిగలను ఉద్దేశించి 2012లో "వస్తున్న మీకోసం" కార్యక్రమం సందర్భంగా ఉమ్మడి పాలమూరు జిల్లాలో అన్న మాటలు నేడు నిజమయ్యాయని.. ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ సాధించే క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషిని జాతి మరువరానిదని, అందుకే మనస్ఫూర్తిగా ఆయనకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అన్నారు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు...


ఆయన రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలో మీడియాతో మాట్లాడుతూ..

ఎస్సీలకు ఏబిసిడి వర్గీకరణ చేసే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుందని ఆనాడే చెప్పి మందకృష్ణ మాదిగ దండోరాకు ఆనాడే మద్దతు పలికిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలని తెలిపారు. చెప్పులు కుట్టే చేతులు చరిత్ర సృష్టించాలి అన్న ప్రసంగం నేటికీ పాలమూరు ప్రజలకు గుర్తుండిపోయిందని అన్నారు.

2012 సంవత్సరం అక్టోబర్ 26వ తేదీన వస్తున్న మీకోసం తెలుగుదేశం పాదయాత్ర కార్యక్రమంలో అమరవాయి మీదుగా బూడిదపాడు వద్ద రోడ్డుపై చెప్పులు కుట్టుకునే హనుమంతు అనే వ్యక్తి వద్ద ఆగి చంద్రబాబు నాయుడు స్వయంగా చెప్పులు కుట్టారని అప్పుడే ఈ ప్రసంగం చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ గురించి కీలకంగా మాట్లాడిన చంద్రబాబు ప్రసంగానికి నేటికీ 11 సంవత్సరాల 9 నెలల ఆరు రోజులు అయ్యిందని బక్కని నర్సింహులు గుర్తు చేశారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొట్టమొదట ఏబిసిడి వర్గీకరణ అమలు చేసింది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని గుర్తు చేశారు. అప్పుడున్న దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు జోక్యంతో ఏబిసిడి వర్గీకరణ అమలు సగంలోనే ఆగిపోయిందని పేర్కొన్నారు.

అయితే మందకృష్ణ మాదిగ దండోరా కార్యక్రమానికి ఆనాడే మద్దతు పలికిన చంద్రబాబు నాయుడు వర్గీకరణ సాధించే క్రమంలో తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారని మళ్లీ ఇప్పుడు కేంద్రంలో కీలక భూమిక పోషిస్తున్న చంద్రబాబు మాదిగలకు ఏబిసిడి వర్గీకరణ అవకాశం



అందించే విధంగా మరోసారి తన చిత్తశుద్ధిని నిరూపించుకున్నారని ఆయన కొనియాడారు.

### దళితుల అభివృద్ధి కోసమే..

దళితుల అభివృద్ధి కోసమే నాటి నుండి నేటి వరకు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అదేవిధంగా ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వరకు జాతి అభివృద్ధి కోసం కృషి చేశారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ప్రాంతాలకు వర్గాలకు అతీతంగా అభివృద్ధిని చేపట్టారని వివరించారు.

అన్ని వర్గాలకు ఆశ్రమ పాఠశాలలు మళ్లీ బడికి పథకం అక్షర సంక్రాంతి అక్షర కిరణం లాంటి సంక్షేమంతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. విద్యా విషయంలో చదువుల పండగ చట్టాన్ని తీసుకువచ్చారని పేర్కొన్నారు. అంటరానితనం నిర్మూలన కోసం ఎన్నో సంక్షేమాలు అమలుపరిచారని అన్నారు. తను తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ హోదాలో ఉన్నప్పుడు మెదక్ పెద్దిరెడ్డిపేట లో అంటరానితనం నిర్మూలన కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు గుర్తు చేశారు.

దేవాలయ ప్రవేశాలు రెండు గ్లాసుల విధానాలను రూపుమాపేవిధంగా జస్టిస్ పున్నయ్య కమిషన్ వేశారని వివరించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మాదిగలకు రిడ్ క్యాప్, లెదర్ పార్కులను పెట్టామని గుర్తు చేశారు. జన్మభూమి ఇలాంటి కార్యక్రమాల్లో కూడా అంటరానితనం నిర్మూలనకు కృషి చేశామని తెలిపారు. ఏబిసిడి వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ తో చేతులు కలిపి అనేక ఉద్యమాల్లో తన మద్దతు తెలియజేశారని పేర్కొన్నారు. ఎంతో దూరదృష్టి ఉన్న నేత చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. తెలంగాణ ప్రాంతీయ విభేదాలు పక్కన పెట్టి తెలుగువారి అభివృద్ధి కోసం తన శక్తివంచన లేకుండా కృషిచేసి తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ తనకు రెండు కళ్ళని చెప్పిన నాయకుడు చంద్రబాబు నాయుడు అని అన్నారు. మొట్టమొదట నందమూరి తారకరామారావు ఆనాడు 1947 కన్నా ముందు ఉన్న 565 సంస్థానాలలో ఉన్న పటేల్ పట్వారి మాలి పటేల్ వ్యవస్థలను రూపుమాపి ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కుతుందని ఈ సందర్భంగా బక్కని గుర్తు చేశారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 04, ఆగస్టు 2024

# చందమామ దూరమైపోతున్నాడు..



'చందమామ రావే.. జాబిల్లి రావే..' అంటూ మనం పాటలు కూర్చిన చందమామ భూమికి దూరంగా జరిగిపోతోందట.

విస్కసిన్-మ్యా డిసన్ యూనివర్సిటీ పరిశోధకులు ఈ విషయాన్ని కనుగొన్నారు. ఏటా 3.8cm చొప్పున చంద్రుడు దూరమవుతుండటం భూభ్రమణం మీద ప్రభావం చూపిస్తుందని చెబుతున్నారు.

200 మిలియన్ సంవత్సరాల తర్వాత భూ భ్రమణానికి 25 గంటలు పడుతుందని పేర్కొన్నారు. కాగా, 1.4 బిలియన్ ఏళ్ల క్రితం ఓ రోజు 18 గంటల్లో పూర్తయ్యేదని పరిశోధనలో తేలింది.

## 100 మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్

- ఆందోళనలో తల్లిదండ్రులు

**నంద్యాల,మహానాడు:**

వేంకటేశ్వరపురంలోని ఒక ప్రైవేట్ స్కూల్/జూనియర్ కాలేజీలోని విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయింది. సుమారు 100 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, వీరేచనాలతో ఇబ్బందులు పడ్డారు. ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి విద్యార్థులకు స్కూల్ యాజమాన్యం చికిత్స అందిస్తోంది. విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఆస్పత్రికి చేరుకున్నారు.

## ప్రముఖ నృత్యకారిణి యామినీ కృష్ణమూర్తి కన్నుమూత

**ఢిల్లీ,మహానాడు:**

ప్రముఖ భరతనాట్య, కూచిపూడి నర్తకిగా ఖ్యాతిగాంచిన యామినీ కృష్ణమూర్తి(84) కన్నుమూశారు. వృద్ధాప్య సంబంధిత అనారోగ్య సమస్యలతో గత కొంతకాలంగా బాధపడుతున్న ఆమె.. దిల్లీలోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం తుదిశ్వాస విడిచారు.



1940లో మదనపల్లెలో జన్మించారు. యామినీకి 1968లో పద్మశ్రీ, 2001లో పద్మభూషణ్, 2016లో పద్మ విభూషణ్ పురస్కారాలతో కేంద్ర ప్రభుత్వం సత్కరించింది. గతంలో తితిదే ఆస్థాన నర్తకిగా కూడా ఆమె సేవలందించారు. ఢిల్లీలో 'యామినీ స్కూల్ ఆఫ్ డ్యాన్స్' స్థాపించి నృత్యంలో ఎంతో మందికి శిక్షణ ఇచ్చారు. ఏ ప్యాషన్ ఫర్ డ్యాన్స్ పేరుతో పుస్తకం రచించారు.

## నీట్ యూజీ రాష్ట్ర ర్యాంకుల విడుదల

**న్యూఢిల్లీ, మహానాడు:**



ఆంధ్రప్రదేశ్ 2024-25 విద్యా సంవత్సరంలో రాష్ట్రానికి సంబంధించి నీట్ యూజీలో 43,788 ర్యాంకుల్ని NTA ప్రకటించింది. 720 మార్కులకు గాను అన్జర్వుడు/EWS కేటగిరీకి 162, OBC/SC/ST విభాగాలకు 161-127, OBC/SC/ST(PWD) కేటగిరీలకు 143-127 మార్కుల్ని కటాఫ్ ప్రకటించారు.ఇక వైద్యవిద్య కోర్సుల్లో అఖిల భారత కౌన్సెలింగ్ ప్రక్రియ ఈ నెల 14 నుంచి ప్రారంభం కానుంది. అది ముగిశాక రాష్ట్ర కోటా కౌన్సెలింగ్ ప్రారంభిస్తారు.

# రాజకీయాలు పక్కనబెట్టి మిడ్ మానెర్ నుండి నీటిని పంపింగ్ చేయండి

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజి మంత్రి హరీష్ రావు లేఖ

**హైదరాబాద్,మహానాడు:**

రాజకీయాలు పక్కనపెట్టి రైతాంగం సమస్యలు పరిష్కరించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీష్‌రావు కోరారు. ఆ మేరకు మిడ్‌మానేరు నుంచి నీటిని పంపింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఒక లేఖ రాశారు.

హరీష్‌రావు లేఖ పూర్తి పాఠమిదీ..

శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి,
తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి.
నమస్కారములు

సిద్దిపేట జిల్లాలోని అన్నపూర్ణ (అంతగిరి) రిజర్వాయర్, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్‌లు పూర్తిగా నీళ్ల లేక రిజర్వాయర్ లు అడుగంటి పోయే పరిస్థితికి



చేరుకున్నాయి. గత సంవత్సరం ఇదే ఆగస్టు నెలలో అనంతగిరి రిజర్వాయర్ లో 3.32 టి ఎం సీల నీళ్ళు ఉంటే ప్రస్తుతం 0.75 టి ఎం సి లు, రంగనాయక సాగర్ లో 2.38 టి ఎం సి లకు గాను ప్రస్తుతం 0.67 టి ఎం సీలు, మల్లన్న సాగర్ 18 టి ఎం సీలకు గాను ప్రస్తుతం 8.5 టి ఎం సి లు, కొండ పోచమ్మ సాగర్ 10 టి ఎం సి లకు గాను ప్రస్తుతం 4.5 టి ఎం సీలు మాత్రమే ఉన్నాయి.

ఒకవైపు రిజర్వాయర్లలో నీళ్లు లేక, మరోవైపు వర్షాలు కురవక రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. పంటలు వేయాలా వద్దా అనే అయోమయంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. గత సంవత్సరం ఇదే సమయంతో పోలిస్తే జిల్లాల పంటల సాగు విస్తీర్ణం కూడ తగ్గి పోయింది.

కాబట్టి రాజకీయాలు పక్కనబెట్టి మిడ్ మానేరు నుండి అన్నపూర్ణ రిజర్వాయర్, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్ లకు నీటిని పంపింగ్ చేసేలా ఇరిగేషన్ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేయాలని, అదేవిధంగా కాలువల ద్వారా నీటిని విడుదల చేసి ఆయకట్టుకు నీళ్లందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా రైతాంగం పక్షాన కోరుతున్నాను.

**కృతజ్ఞతలతో..**
తన్నీరు హరీశ్ రావు,
సిద్దిపేట శాసనసభ్యులు

# సంజీవని వైద్యాలయం పేదలకు అపర సంజీవని

- అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్
- కూచిపూడి సంజీవని వైద్యాలయంలో ధన్వంతరి వార్డ్ ప్రారంభం
- ముఖ్య అతిధిగా విచ్చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

**కూచిపూడి,మహానాడు:**

సంజీవని వైద్యాలయం పేదలకు అపర సంజీవ నిలా నిలుస్తోందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు.

శనివారం పామర్రు నియోజకవర్గం మొవ్వ మండలం కూచిపూడిలో ఉన్న రవిప్రకాష్ సిలికానాంధ్ర సంజీవని వైద్యాలయంలో నూతనంగా ధన్వంతరీ వార్డ్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ముఖ్య అతిధిగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ



మంత్రి సత్యకుమార్ యాదవ్, సభాధ్యక్షులుగా పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, ఆత్మీయ అతిధులుగా అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ గీతాభాయ్



విచ్చేసి నూతన ధన్వంతరి వార్డ్ ప్రారం భించారు. సంజీవని వైద్యాలయం వ్యవస్థాపకులు, సిలి కానాంధ్ర వ్యవస్థాప కులు కూచిభొట్ల ఆనంద్, ప్రముఖ జర్నలిస్ట్ రవిప్రకాష్ పర్యవేక్షణలో జరిగిన ఈ ప్రారంభ మహోత్సవానికి వచ్చిన అతిధులు అందరూ ఆసుపత్రిని సందర్శించారు.





# మేరా భారత్ మహాన్!

## మన దేశం గురించి 35 'మైండ్ బ్లోయింగ్' నిజాలివి

- ప్రపంచంలో ఇంగ్లీష్ అత్యధికంగా మాట్లాడే రెండో దేశం భారత్. తొలి దేశం అమెరికా.
- ప్రపంచంలోని రాజ్యాంగాల్లో ఇండియాదే అతి పెద్దది. 448 ఆర్టికల్స్, 25 భాగాలు, 12 షెడ్యూళ్లతో ఉంటుంది.
- ఆసియా సింహాలను పరిరక్షిస్తున్న ఏకైక దేశం ఇండియానే.
- ప్రపంచంలో అత్యధిక శాఖాహారులున్న దేశం కూడా మనదే. దాదాపు 40 శాతం భారతీయులు మాంసాహారం ముట్టరు.
- ఇండియాలోని రోడ్లతో భూమి అంతటినీ 117 సార్లు చుట్టేయొచ్చు.
- భారత సాఫ్ట్‌వేర్ కంపెనీలు 90 దేశాలకు తమ ప్రొడక్టులను ఎగుమతి చేస్తాయి. అమెరికా సహా మరే దేశానికీ ఈ ఘనత దక్కలేదు.
- మార్స్ పరిశీలనకు ఉపగ్రహాలను పంపేందుకు ఇతర దేశాలు వెచ్చించిన మొత్తంలో 75 శాతం తక్కువకే ఇస్రో విజయం సాధించింది.
- యూఎస్, జపాన్ ల తరువాత సూపర్ కంప్యూటర్లను తయారు చేసిన, చేస్తున్న ఏకైక దేశం ఇండియానే.
- 2014లో జరిగిన ఎన్నికల్లో ఇండియాలో ఓట్లు వేసిన వారి సంఖ్య 54 కోట్లు. అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా, జపాన్ దేశాల మొత్తం జనాభా కన్నా ఇదే అధికం.
- మరో ఏడాది నాటికి ప్రపంచంలోని కార్మిక శక్తిలో 25 శాతం ఇండియా నుంచే వెళుతుందని అంచనా.
- జాతీయ క్రీడ అంటూలేని దేశాల్లో ఇండియా ఒకటి
- ఇండియాలో సుమారు 1000 భాషలున్నాయి. జాతీయ భాష కూడా లేదు. హిందీ, ఇంగ్లీష్ లు అధికార భాషలుగా గుర్తింపు పొందాయి.
- అన్ని యూరోపియల్ భాషలకూ మూలమైన సంస్కృతం ఇండియాలో పుట్టిందే.
- ప్రపంచ తొలి యూనివర్శిటీ క్రీస్తు పూర్వం 700 సంవత్సరాలకు ముందే ఇండియాలో మొదలైంది. అదే తక్షశిల. ఇక్కడ ప్రపంచ నలుమూలల నుంచి 10,500 మంది విద్యార్థులకు 60 సబ్జెక్టుల్లో బోధనలు సాగాయనడానికి ఆధారాలున్నాయి.
- గతంలో భారత రూపాయి ఎన్నో దేశాల్లో అధికారిక కరెన్సీగా చలామణి అయింది. ఒమన్, దుబాయ్, కువైట్, బహ్రెయిన్, ఖతార్, కెన్యా, ఉగాండా, సీషల్స్, మారిషస్ దేశాలు అధికారిక కరెన్సీగా రూపాయిని వాడాయి.
- ఇప్పటివరకూ జరిగిన ప్రపంచ స్థాయి పోటీల్లో ఓటమెరుగని జట్టుగా భారత కబడ్డీ జట్టు నిలిచింది. భారత కబడ్డీ ఆటగాళ్లు తామాడిన అన్ని వరల్డ్ కప్ పోటీల్లో విజేతలుగా నిలిచారు.
- వరల్డ్ రికార్డులను క్రియేట్ చేయడంలో ప్రపంచంలో మూడో స్థానం మనది. తొలి రెండు స్థానాల్లో అమెరికా, బ్రిటన్ ఉన్నాయి.
- ప్రపంచంలో బంగారాన్ని అత్యధికంగా వినియోగిస్తున్న దేశాల్లో ఇండియా రెండవది.
- ప్రపంచంలోనే సుగంధ ద్రవ్యాలను అత్యధికంగా ఉత్పత్తి చేస్తున్న దేశం ఇండియానే.
- 1990లో జరిగిన గల్ఫ్ వార్ సమయంలో అతిపెద్ద ప్రజల తరలింపును భారత్ చేపట్టింది. ఆ దేశాల్లో ఉన్న సుమారు 1.7 లక్షల మందిని 488 ఎయిర్ ఇండియా విమానాలు 59 రోజులు శ్రమించి దేశం దాటించాయి.



- ఐక్యరాజ్యసమితి నిర్వహించే శాంతి దళాల్లో అత్యధికులు భారతీయులే.
- గడచిన 1000 సంవత్సరాల్లో భారత్ స్వయంగా ఏ దేశంపైనా దాడి చేయలేదు.
- 1896 వరకూ ప్రపంచానికి వజ్రాలను అందించిన ఏకైక దేశం ఇండియా మాత్రమే. కృష్ణా నది డెల్టా, ముఖ్యంగా ఇప్పటి హైద్రాబాద్,తెలంగాణ,కృష్ణా, గుంటూరు జిల్లాల్లోనే ప్రపంచ ప్రఖ్యాత వజ్రాలెన్నో లభించాయి.
- చైనా, అమెరికాల తరువాత అతిపెద్ద సైనిక శక్తి మనదే.
- ప్రపంచంలోని అతిపెద్ద రైల్వే ప్లాట్ ఫాం ఖరగ్‌పూర్‌లో ఉంది. దీని పొడవు 2.773 కిలోమీటర్లు.
- ప్రపంచంలో తొలిసారిగా పర్సనలైజ్డ్ స్టాంపులను అందించిన దేశం ఇండియానే.
- ఇండియాలో రోజుకు 14,300 రైళ్లు తిరుగుతుండగా, అవి ప్రయాణించే దూరం చంద్రడికి, భూమికి మధ్య ఉన్న దూరానికి మూడున్నర రెట్లు అధికం.
- ప్రపంచంలో అత్యధికంగా సినిమాలు తీసే దేశం కూడా ఇండియానే.
- ప్రపంచంలో అత్యంత పురాతన నగరం మనదేశంలోనే ఉంది. అదే వారణాసి.
- ఆసియాలోనే అత్యంత పరిశుభ్ర గ్రామం మేఘాలయాలో ఉంది. దాని పేరు మౌలినాంగ్. ప్రపంచంలోనే అత్యధికంగా వర్షం పడే ప్రాంతమూ మేఘాలయాలో ఉంది. అదే చిరపుంజి. ఇక్కడ ప్రతియేటా సరాసరిన 467 అంగుళాల వర్షపాతం నమోదవుతుంది.
- అత్యధిక విద్యార్థులు ఉన్న స్కూలు కూడా మనదే. లక్నోలోని సిటీ మాంటిస్సోరి పాఠశాలలో ఏటా 45 వేల మంది విద్యను అభ్యసిస్తుంటారు.
- పన్నెండేళ్లకు ఓసారి జరిగే గంగానది కుంభమేళాకు వచ్చే ప్రజల సంఖ్య అంతరిక్షం నుంచి కూడా కనిపించేంత ఎక్కువగా ఉంటుంది.
- సంఖ్యాశాస్త్రాన్ని ఆర్యభట్ట కనుగొంటే, బ్రహ్మగుప్త సున్నా విలువ ప్రపంచానికి తెలిపారు.
- ఆల్ జీబ్రా, త్రికోణమితిలను ప్రపంచానికి అందించింది ఇండియానే.
- మానవ చరిత్రలో తొలి వైద్య విధానం 'ఆయుర్వేద'ను అందించింది ఇండియానే. ఇవే కాదు, ఇంకెన్నో ఘనతలను ఇండియా సాధించింది, సాధిస్తూ ఉంది.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | ఆదివారం 04, ఆగస్టు 2024



## మాజీ సీజేఐ ఎన్వీ రమణతో మంద కృష్ణ మాదిగ భేటీ

ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమించిన మంద కృష్ణ మాదిగ బృందాన్ని అభినందించిన మాజీ సీజేఐ ఎన్వీ రమణ ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్ట్ ఇచ్చిన తీర్పును పకడ్బందీగా ఎలా అమలు చేయాలన్న అంశంపై మాజీ సీజేఐ ఎన్వీ రమణ సలహాలు, సూచనలు కోరిన మంద కృష్ణ మాదిగ..





## తొలిసారి కులాంతర విహహం చేసుకుంటే రూ.2.5 లక్షలు ఫ్రీ

కేంద్ర ప్రభుత్వం డాక్టర్ అంబేద్కర్ ఫౌండేషన్ వివాహ పథకం ద్వారా కొత్తగా పెళ్లయిన జంటలకు రూ.2,50,000 ఉచితంగా అందజేస్తుంది. అయితే ఈ పథకానికి తొలిసారి కులాంతర విహహం చేసుకున్న వారు మాత్రమే అర్హులు. పెళ్లి చేసుకునే వారిలో ఒకరు షెడ్యూల్డ్ క్యాస్ట్‌కు మరొకరు నాన్ షెడ్యూల్డ్ క్యాస్ట్‌కు చెందిన వారు అయ్యి ఉండాలి. మ్యారేజి సర్టిఫికెట్ తప్పనిసరి.

రాజధాని నిర్మాణానికి బంగారు గాజులను విరాళంగా ఇచ్చిన విజయవాడకు చెందిన గూడపాటి మాణిక్యాంబ





రాజధానికి రూ.3.42 లక్షలను విరాళంగా అందించిన విజయవాడకు చెందిన నిర్మల



చిత్తూరుకు చెందిన వల్లేరు వెంకటేశ్ నాయుడు రాజధానికి లక్ష రూపాయలను విరాళంగా అందించారు.



బిగ్ బాస్ ఫేమ్ నూతన్ నాయుడు ఇవ్వాళ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# నేడు చుక్కల అమావాస్య

ఆషాఢమాసంలోని చివరి రోజైన చుక్కల అమావాస్య గురించి చాలామంది విని ఉండరు. కానీ ఆ రోజున పితృదేవతలను తల్చుకున్నా , గౌరీవ్రతం చేసినా , దీపపూజ నిర్వహించినా గొప్ప ఫలితం దక్కుతుందని అంటున్నారు పెద్దలు.

ఎందుకంటే...హిందూ పంచాంగంలో జన వరిలో వచ్చే మకర సంక్రాంతికి ఎంత ప్రాముఖ్యత ఉందో, జులై మాసంలో వచ్చే కర్కాటక సంక్రాంతికి కూడా అంతే ప్రాధాన్యత ఉంది. మకర సంక్రాంతి సమయంలో ఉత్తరా యణం మొదలైతే, కర్క సంక్రాంతికి దక్షిణా యనం మొదలవుతుంది.

దక్షిణాయన కాలంలో పితృదేవతలు మనకు సమీపంలోనే ఉంటారని చెబుతారు. అందుకనే దక్షిణాయంలో వచ్చే తొలి అమావాస్య రోజున వారికి ఆహ్వానం పలుకుతూ తర్పణాలను విడిస్తే మంచిదని సూచిస్తారు. అదే చుక్కల అమావాస్య.

ఇక ఆషాఢమాసంలో చేసే జపతపాలకు , దానధర్మాలకు విశేషమైన ఫలితం లభిస్తుందని కూడా పెద్దల మాట. కాబట్టి ఈ రోజున పెద్దలని తల్చుకుంటూ పితృకర్మలు నిర్వహించినా , వారి పేరున దానధర్మాలు చేసినా పెద్దల ఆత్మశాంతి స్తుందన్నమాట !

ఆషాఢ అమావాస్య రోజున గౌరీ పూజ చేయడం కూడా మంచిదట. ఆషాఢ అమావాస్య మర్నాటి నుంచి శ్రావణ మాసం మొదలవుతుంది. శ్రావణ మాసం అంటే పెళ్లి ముహూర్తాలు మొదలయ్యే కాలం. కాబట్టి ఈ శ్రావణంలో అయినా మంచి పెళ్లి సంబంధం కుదరాలని కోరుకుంటూ, మాసానికి ముందు రోజున కన్నెపిల్లలు గౌరీదేవిని పూజిస్తారు.

ఇందుకోసం పసుపుముద్దని గౌరీదేవిగా భావించి , ఆమెను కొలుచుకుంటారు. బియ్యపు పిండితో చేసిన కుడుములను అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారు. ఈ రోజు గౌరీపూజ చేసుకుని ఆమె రక్షను ధరించిన అవివాహితులకు త్వరలోనే వివాహం జరుగుతుందని నమ్ముతారు.

ఈ అమావాస్య రోజున అవివాహితలే కాదు... కొత్త కోడళ్లు కూడా 'చుక్కల అమావాస్య' పేరుతో ఒక నోముని నోచుకుంటారట.

ఇందుకోసం గౌరీపూజని చేసి , సందెవేళ వరకు నిష్టగా ఉపవాసాన్ని ఆచరిస్తారు.



అమ్మవారి ముందు వంద చుక్కలు పెట్టి వాటి మీద వంద దారపు పోగులను ఉంచుతారు. ఆ దారపు పోగులను ఒక దండగా అల్లుకుని మర్నాటి వరకూ ధరిస్తారు. స్తోమత ఉన్నవారు నోము సందర్భంగా బంగారపు చుక్కలను కూడా దానం చేసేవారట. దక్షిణాయనం ఖగోళానికి సంబంధించిన పండుగ కాబట్టి , ఆకాశంలో చుక్కలను సూచిస్తూ ఈ నోము మొదలై ఉండవచ్చు. తమ మాంగళ్యం కల'కాలం' ఉండాలన్నదే ముత్తయిదువుల కోరిక కదా !

ఆషాఢ బహుళ అమావాస్యనాడు కొన్ని ప్రాంతాలలో దీపపూజ చేయడం కూడా కని పిస్తుంది. అషాఢమాసంతో సూర్యుడు దక్షిణాయ నానికి మరలుతాడు. రాత్రివేళలు పెరుగుతాయి, చలి మొదలవుతుంది. చలి, చీకటి అనేవి అజ్ఞానానికి, బద్ధకానికీ, అనారోగ్యానికీ చిహ్నాలు. వాటిని పారద్రోలి వెలుగుని, వేడిని ఇచ్చేవి దీపాలు.

అందుకు సూచనగా దీపపూజని చేస్తారు. ఇందుకోసం పీటలు లేదా చెక్కపలకలని శు భ్రంగా అలికి , వాటి మీద ముగ్గులు వేస్తారు. ఆ పలకల మీద ఇంట్లో ఉన్న దీపస్తంభాలు లేదా కుందులను ఉంచుతారు. ఆ దీపాలకు పసుపు కుంకుమలతో అలంకరించి వెలిగిస్తారు.

మనం అంతగా పట్టించుకోని చుక్కల అమా వాస్య వెనకాల ఇన్ని తతంగాలు ఉన్నాయన్న మాట.

## వాయనాడ్ ఘటనలో మృతుల సంఖ్య 344

**వాయనాడ్,మహానాడు:**
కేరళలోని వాయనాడ్‌లో కొండచరియలు విరిగి పడిన ఘటనలో మృతుల సంఖ్య 344కు చేరుకోగా, మరో 206 మంది గల్లంతయ్యారు. రెస్క్యూ టీం ఆపరేషన్ కొనసాగుతోంది. రక్షణ దళాలు, NDRF, SDRF, పోలీసు, అగ్నిమాపక



సేవ, వాలంటీర్‌లకు చెందిన 1,500 మంది సిబ్బందితో కూడిన రెస్క్యూ టీమ్ శనివారం ఉదయం చురలమల, వెల్లరిమల, ముండకైల్, పంచిరిమడోమ్‌లోని నాలుగు ప్రాంతాలలో సోదాలు ప్రారంభించింది.

ఇప్పటి వరకు 152 మృతదేహాలను గుర్తించగా, 74 మందిని గుర్తించాల్సి ఉంది. మృతుల్లో 30 మంది చిన్నారులు కూడా ఉన్నారు. శిథిలాల నుంచి పెద్ద సంఖ్యలో ఛిద్రమైన శరీర భాగాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఇక్కడ సుమారు 100 సహాయక శిబిరాలు ఉన్నాయి. వీటిలో సుమారు 9,500 మందిని తరలించారు.

జిల్లాలోని వివిధ ఆసుపత్రుల్లో 84 మంది చికిత్స పొందుతున్నారు. 217 మృతదేహాలు, 143 శరీర భాగాలకు పోస్టుమార్టం నిర్వహిం చామని, 119 మృతదేహాలను బంధువులకు అప్పగించామని చెప్పారు. ఓ ప్రకటన ప్రకారం, 518 మంది ఆసుపత్రులలో చేరారు.

వారిలో 89 మంది చికిత్స పొందుతున్నారు. కాగా, జూలై 30న ప్రారంభమైన సెర్చ్ అండ్ రెస్క్యూ ఆపరేషన్ చివరి దశకు చేరుకుందని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ తెలిపారు.



ఇంకా 206 మంది గల్లంతయ్యారని తెలిపారు.

కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల్లో శనివారం వరుసగా ఐదో రోజు కూడా సోదాలు కొనసాగుతున్నాయి. శిథిలాలలో ఇంకా చిక్కుకున్న వ్యక్తుల కోసం వెతకడానికి 1,300 మందికి పైగా రెస్క్యూ వర్కర్లు, భారీ యంత్రాలు, అత్యాధునిక పరికరాలను మోహరించారు.

122 టెరిటోరియల్ ఆర్మీలో లెఫ్టినెంట్ కల్నల్, కన్నూర్ యూనిట్‌కు అనుబంధంగా ఉన్న నటుడు మోహన్‌లాల్ శనివారం ఉదయం తన యూనిట్‌తో బాధిత ప్రాంతాలకు చేరుకున్నారు. మోహన్‌లాల్, సైనిక దుస్తులు ధరించి, ముందుగా మప్పాడిలోని బేస్ క్యాంపుకు చేరుకుని రక్షణ దళాలను కలిశారు.

అనంతరం చురల్‌మల చేరుకుని రెస్క్యూ టీమ్‌తో మాట్లాడారు.



సుమారు కోటిన్నర విలువ కలిగిన ఎర్రచందనం దుంగలు స్వాదీనం చేసుకున్న తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసులు



ఒంగోలులోని ప్రకాశం భవనంలో జిల్లా కలెక్టర్ త్రమిమ్ అన్సారియాని మర్యాదపూర్వకంగా కలిసిన ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి . ఈ సందర్భంగా పలు సమస్యలు మరియు అభివృద్ధి పనుల గురుంచి కలెక్టర్‌తో చర్చించారు.



**తిరుమల:** కేంద్ర ఉక్కు మరియు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మను తిరుమలలోని లైలావతి అతిథి గృహంలో మర్యాద పూర్వకంగా కలిసిన ఆం.ప్ర రాష్ట్ర సమాచార శాఖ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి.



గత వైసిపి ప్రభుత్వ హయాంలో 2019 నుండి 2024 వరకు జరిగిన కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ నిధులు మరియు స్మార్ట్ సిటీ నిధులు దుర్వినియోగంపై విచారణ చేపట్టి బాధ్యులపై తగు చర్యలు చేపట్టాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం అందజేసిన కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు

## పెమ్మసాని పిలుపునకు కదిలిన బ్యాంకర్లు

### జి.జి.హెచ్‌కు 28 ఏసీలు ఉచితంగా అందజేత

**గుంటూరు, మహానాడు:**
జి జి హెచ్ లో ఏ.సీల సమస్యల పరిష్కారం దిశగా గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ గారు ఇచ్చిన పిలుపునకు పలువురు ప్రైవేట్ బ్యాంకర్లు స్పందించారు. జిజిహెచ్ లోని పలు విభాగాలకు 28 బ్రాండెడ్ ఏసీలను పెమ్మసానికి జి జి హెచ్ లో శనివారం అందజేశారు. ఉదయం జరిగిన సి.టీ స్కాన్ ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం ఏ.సీ.లను పరిశీలించిన పెమ్మసాని, ఎమ్మెల్యేలు కలిసి ఏ.సీలను సూపరిండెంట్ కిరణ్ కుమార్ కు అందజేశారు.



9

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | ఆదివారం 04, ఆగస్టు 2024



## ‘తండేల్’ టీం మ్యూజిక్ ప్రమోషన్స్ స్టార్ట్

యువ సామ్రాట్ నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా చందూ మొండేటి దర్శకత్వంలో అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీ వాసు నిర్మిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ "తండేల్". ఈ సినిమాకి నేషనల్ అవార్డ్ విన్నింగ్ కంపోజర్ దేవి శ్రీ ప్రసాద్ మ్యూజిక్ అందిస్తున్నారు. రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ బర్త్ డే సందర్భంగా ‘తండేల్’ టీం ఆయనకు విషెస్ తెలియజేసింది.

హీరో నాగ చైతన్య, డైరెక్టర్ చందూ మొండేటి, నిర్మాత బన్నీవాసు, దేవిశ్రీని కలిసి బర్త్ డే విషెస్ అందించారు. ఈ సందర్భంగా మేకర్స్ రిలీజ్ చేసిన ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ‘తండేల్’లో మ్యూజిక్ ఒక మేజర్ హైలెట్ గా వుండబోతుంది. సినిమా కోసం చార్ట్ బస్టర్ అల్బమ్ కంపోజర్ చేశారు దేవిశ్రీ. సాంగ్స్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సెన్సేషనల్ గా వుండబోతున్నాయి. తర్వలోనే మేకర్స్ మ్యూజిక్ ప్రమోషన్స్ కిక్ స్టార్ట్ చేస్తారు. ‘తండేల్’ లో నాగ చైతన్య, సాయి పల్లవి ఇద్దరూ తమ కెరీర్‌లో మోస్ట్ ఛాలెంజింగ్ క్యారెక్టర్స్ చేస్తున్నారు. ఇందులో డి-గ్లామర్ అవతార్‌లలో కనిపిస్తారు. మ్యాసీవ్ బడ్జెట్‌తో గ్రాండ్ స్కేల్ లో రూపొందుతున్న ఈ మూవీ ఇండస్ట్రీలో న్యూ టెక్నికల్ బెంచ్‌మార్క్‌లను సెట్ చేయనుంది.

## ‘తిరగబడరసామీ’కి విజయాన్ని అందించిన ప్రేక్షకులకు హ్యాట్సప్



యంగ్ అండ్ ప్రామెసింగ్ హీరో రాజ్ తరుణ్ హీరోగా, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ ఎఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వంలో రూపొందిన హోల్సమ్ ఎంటర్‌టైనర్ ‘తిరగబడరసామీ’. మాల్వి మల్హోత్రా కథానాయికగా నటించింది. మన్నారా చోప్రా మరో కీలక పాత్రలోకనిపించింది. సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా బ్యానర్ పై మల్కాపురం శివకుమార్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఆగస్ట్ 2న విడుదలైన ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి సూపర్బ్ రెస్పాన్స్‌తో విజయాన్ని అందుకుంది. ఈ నేపథ్యంలో టీం సక్సెస్ మీట్ నిర్వహించింది. సక్సెస్ మీట్‌లో డైరెక్టర్ ఎ ఎస్ రవికుమార్ చౌదరి మాట్లాడుతూ.. చాలా గ్యాప్ తర్వాత ఈ సినిమా చేశాను. మా నిర్మాత శివకుమార్ గారికి థాంక్స్. రాజ్, మాల్వీ మల్హోత్రా, మన్నారా చోప్రా, మకరంద్ దేశ్‌పాండే, రఘు బాబు ఇలా మంచి యాక్టర్స్ ని ఇచ్చారు. మంచి లోకేషన్స్ ఇచ్చారు. జవహర్ రెడ్డి చాలా హార్ట్‌ఫుల్ గా పని చేశారు. రాజ్ అద్భుతంగా పెర్ఫార్ చేశాడు. తెలుగు ప్రేక్షకులకు హ్యాట్సప్. నిన్నటి కంటే ఈ రోజు కలెక్షన్స్ థియేటర్స్ పెరిగాయి. మంచి సినిమాని ఏదీ అడ్డుకోలేదని నిరూపించారు ఆడియన్స్. జేబీ చాలా మంచి మ్యూజిక్ ఇచ్చారు. మాల్వి చాలా చక్కగా నటించింది.

మన్నారా చోప్రా రాధబాయ్ పాటకు మాస్ రెస్పాన్స్ వస్తోంది. ఈ సినిమాలో పని చేసిన అందరికీ థాంక్స్’ అన్నారు.

## ‘అలనాటి రామచంద్రుడు’కు వస్తున్న పాజిటివ్ రెస్పాన్స్ ఆనందాన్ని ఇచ్చింది: హీరో కృష్ణ వంశీ & టీం

యంగ్ అండ్ ట్యాలెంటెడ్ కృష్ణ వంశీ, మోక్ష లీడ్ రోల్స్‌లో నటించిన లవ్ ఎంటర్ టైనర్ ‘అలనాటి రామచంద్రుడు’. చిలుకూరి ఆకాష్ రెడ్డి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని హైనివా క్రియేషన్స్ బ్యానర్ పై హైమావతి, శ్రీరామ్ జడపోలు నిర్మించారు. టాప్ ప్రొడక్షన్%ు% డిస్ట్రిబ్యూషన్ సంస్థ %ూఎజ% ( శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్) ఆగస్ట్ 2న గ్రాండ్ గా విడుదల ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి అద్భుతమైన రెస్పాన్స్ తో మంచి విజయాన్ని అందుకుంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ థాంక్స్ మీట్ నిర్వహించింది. థాంక్స్ మీట్ లో హీరో కృష్ణ వంశీ మాట్లాడుతూ.. ప్రేక్షక దేవుళు ్ళ అని ఎందుకు అంటారో ఇప్పుడు తెలిసింది. ఇప్పటివరకూ ప్రేక్షకుడిగానే సినిమాలు చూశాను. ఇప్పుడు మా సినిమాకి ప్రేక్షకులు ఇస్తున్న ప్రేమ, ఆదరణ చూస్తుంటే మాటలు రావడం లేదు. ప్రేక్షక దేవుళ్ళు అందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు. మా నిర్మాతలు హైమావతి, శ్రీరామ్ జడపోలు, విక్రమ్, జగదీశ్ గారికి ధన్యవాదాలు. ఒక డెబ్యూటెంట్ కి ఇంత గొప్ప అవకాశం రావడం నా అదృష్టం. వారికి జీవితాంతం రుణపడి వుంటాను. సిద్దు పాత్ర నేను చేయగలనని నమ్మి నాకు ఈ అవకాశం ఇచ్చిన దర్శకుడు ఆకాష్ రెడ్డి గారికి చాలా థాంక్స్. ఈ సినిమా నా కెరీర్ లో మంచి మెమరీగా నిలిచిపోతుంది. మోక్ష అద్భుతంగా నటించింది. తను బెస్ట్ కోస్టార్. కంపోజర్ శశాంక్ గారు సోల్ ఫుల్ మ్యూజిక్ ఇచ్చారు. ఆడియన్స్ విజువల్స్ చాలా బ్యూటీఫుల్ గా వున్నాయిని చెబుతున్నారు. ఇంత మంచి



విజువల్స్ ఇచ్చిన డీవోపీ ప్రేమ్ గారికి థాంక్ యూ సో మచ్. ఈ సినిమాలో పని చేసిన అందరికీ పేరు పేరునా ధన్యవాదాలు. ఈ సందర్భంగా మా గురువుగారు సత్యనంద్ గారికి కృతజ్ఞతలు.

ఇంతమంచి విజయాన్ని ఇచ్చిన ప్రేక్షక దేవుళ్ళకు మరోసారి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు’ తెలిజేశారు.



## ‘మిస్టర్ బచ్చన్’ రొమాంటిక్ మెలోడీ జిక్కీ

మాస్ మహారాజా రవితేజ, మాస్ డైరెక్టర్ హరీష్ శంకర్ హైలీ యాంటిసిపేటెడ్ మూవీ ‘మిస్టర్ బచ్చన్’ పై ఎక్సయిట్మెంట్ నెక్స్ట్ లెవల్‌కి చేరుకుంది. రెండు పాటలు ఇప్పటికే చార్ట్‌బస్టర్‌గా నిలిచాయి. ఈ రోజు మేకర్స్ థర్డ్ సింగిల్- జిక్కీ సాంగ్‌ని రిలీజ్ చేశారు. మిక్కీ జె మేయర్ తన అద్భుతమైన ఆర్కెస్ట్రేషన్‌తో మెస్మరైజింగ్ నెంబర్‌ని కంపోజ్ చేశారు. సాంగ్ లో మోడరన్, క్లాసిక్ టచ్‌ని అద్భుతంగా బ్లెండ్ చేశారు. ఈ సాంగ్ వండర్ ఫుల్ మ్యూజికల్ గ్రాండియర్ ని అందిస్తోంది. లిరిక్ రైటర్ వనమాలి పొయిటిక్ డెప్త్ తో ఎమోషన్ ని కంప్లీట్ చేశారు. కార్తీక్, రమ్య బెహరా అందించిన వోకల్స్ టాప్ క్యాలిటీ, మెలోడీ ఇంటర్‌ప్లే సాంగ్ ఎసెన్స్ ని అద్భుతంగా ప్రజెంట్ చేసింది. విజువల్ గా రవితేజ, భాగ్యశ్రీ బ్యూటీఫుల్ కెమిస్ట్రీని పంచుకుంటారు. భాగ్యశ్రీ తన బ్యూటీ, డైనమిక్ హిప్ మూవ్‌మెంట్‌లతో ఆకట్టుకుంటుంది. ఈ పాటలో విజువల్స్ స్టన్నింగ్ గా వున్నాయి. అద్భుతంగా వేసిన సెట్‌లు, రియల్ కాశ్మీర్ లోకేషన్స్ కట్టిపడేశాయి. కాశ్మీర్ సీనిక్ బ్యూటీ గ్రేట్ అంథంటసిటీ యాడ్ చేసింది. బృందా మాస్టర్ కొరియోగ్రఫీ ఎక్స్ ట్రార్డినరీగా వుంది. ఈ రొమాంటిక్ మెలోడీ నిజంగా మిమ్మల్ని మ్యూజికల్ పారడైజ్ లోకి తీసుకువెళుతుంది. నిర్మాత టి.జి.విశ్వ ప్రసాద్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై అత్యద్భుతమైన గ్రాండియర్‌తో ఈ సినిమాని నిర్మిస్తున్నారు.



## 4న వైజాగ్‌లో ‘డబుల్ ఇస్మార్ట్’ ట్రైలర్

మెంటల్ మాస్ మ్యాడ్‌నెస్‌ను చూడటానికి సిద్ధంగా ఉండండి, ఉస్తాద్ రామ్ పోతినేని, డైనమిక్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ మోస్ట్ ఎవెయిటింగ్ హై-బడ్జెట్ పాన్ ఇండియా మూవీ డబుల్ ఇస్మార్ట్ థియేట్రికల్ ట్రైలర్ ఆగస్ట్ 4న విడుదల కానుంది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ వైజాగ్‌లోని గురజాడ కళాక్షేత్రంలో జరగనుంది. టీజర్, పాటలకు అద్భుతమైన రెస్పాన్స్ రావడంతో ట్రైలర్ పై ఎక్సయిట్మెంట్ నెక్స్ట్ లెవల్ లో చేరుకుంది. ట్రైలర్ ప్రేక్షకులను ఆకట్టుకునేలా, మూవీకి మరింత బజ్‌ని క్రియేట్ చేస్తోందని ప్రామిస్ చేయనుంది. డబుల్ ఇస్మార్ట్‌ను పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్, ఛార్మి కౌర్ నిర్మించారు. ఈ చిత్రంలో సంజయ్ దత్, కావ్యా థాపర్ ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం మణిశర్మ అందించగా, డీవోపీగా సామ్ కె నాయుడు, జియాని జియానెలీ పని చేస్తున్నారు. డబుల్ ఇస్మార్ట్ ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం రోజున తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.



## గూఢచారి2 నుంచి ఆరు స్టన్నింగ్ మూమెంట్స్

హీరో అడివి శేష్ తన సెన్సేషనల్ స్పై థ్రిల్లర్ గూఢచారి 6వ యానివర్సరీ సందర్భంగా ఫ్యాన్స్ కోసం ట్విట్టర్ లో థ్రిల్లింగ్ అనౌన్స్ మెంట్స్ చేశారు. స్టన్నింగ్ మూమెంట్స్ తో ఫ్యాన్స్ ని థ్రిల్ చేశారు. గూఢచారి కి సీక్వెల్ గా రూపొందుతున్న ఫ్రాంచైజీని న్యూ హైట్స్ కు ఎలివేట్ చేస్తోంది. ఇప్పటికే 40% షూటింగ్ పూర్తి కావడంతో, మేకర్స్ సినిమాని ఇంటర్నేషనల్ స్కేల్ లో ప్రజెంట్ చేస్తూ ఆరు స్టైలిష్ యాక్షన్ మూమెంట్‌లను రిలీజ్ చేశారు.

ఈ మూమెంట్స్ ఇండియాలోనే కాకుండా గ్లోబల్ ప్లాట్‌ఫారమ్‌లో ప్రత్యేకంగా నిలిచే స్పై థ్రిల్లర్‌ను ప్రజెంట్ చేస్తున్నాయి. 2025 సెకండ్ హాఫ్ లో గ్రాండ్‌గా విడుదల కానున్నఅన్ని ప్రధాన భారతీయ భాషల్లో అవైలబుల్ గా ఉంటుంది. ఇది వైడ్ రేంజ్ లో ప్రేక్షకులకు రీచ్ అవుతోంది. ఈ చిత్రానికి వినయ్ కుమార్ సిరిగినీడి దర్శకత్వం వహించారు. శేష్‌తో కలిసి రైటర్ గా కూడా ఉన్నారు. ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులకు ఎడ్జ్ ఆఫ్ ది సీట్ ఎక్స్ పీరియన్స్ ని అందించబోతోంది. ఈ సందర్భంగా శేష్ మాట్లాడుతూ.. "గూఢచారి సినిమా చాలా ప్రత్యేకమైనది. గత 6 సంవత్సరాలుగా ఈ సినిమా గురించి ప్రశంసలు వింటూనే వున్నాను.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144